RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక


సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 265 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

గురువారం 02, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

### కేటాయింపులపై మంత్రి హరీష్ పెదవి విరుపు



హైదరాబాద్,ఫిబ్రవరి1(ప్రజామంటలు): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై బిఆర్ఎస్ పెదవి విరిచింది. బడ్జెట్ కేటాయింపులపై రాష్ట్ర ఆర్థికమంత్రి హరీష్‌రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది రైతు, పేదల వ్యతిరేక బడ్జెట్ అని విమర్శిం చారు. కేంద్రం తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపిందని, అసలు ప్రాధాన్యత కలిగిన రంగాలను గాలికొదిలేసిందని మండి పడ్డారు. దేశ రైతాంగాన్ని, అభివృద్ధి చెందు తున్న రాష్ట్రాలను నిరుత్సాహపరిచే విధంగా ఉందని హరీష్ అభిప్రాయపడ్డారు. తొమ్మి దేళ్లుగా తెలంగాణ అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి ఈసారి కూడా ప్రస్తావించక పోవడంపై ఆయన మండిపడ్డారు. విభజన హామీల్లో ఓ ఒక్కదాన్ని కేంద్రం అమలు చేయలేదని హరీష్ విమర్శించారు. రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని మండిపడ్డారు.

మిగతా... 2లో



- సాదాసీదాగా బడ్జెట్ కేటాయింపులు
- ఆదాయం రూ.7లక్షలు దాటితే 5 స్లాబుల్లో పన్ను
- రూ.7 నుంచి 9 లక్షల వరకు 5శాతం పన్ను
- ఆదాయం రూ.30లక్షలు దాటితే 30శాతం పన్ను
- భారీగా పెరగనున్న టైర్లు, సిగరెట్ల ధరలు
- పెరగనున్న బ్రాండెడ్ దుస్తుల ధరలు
- విదేశాల నుంచి దిగుమతి అయ్యే రబ్బరు ధర పెంపు
- టీవీ ప్యానెళ్లపై కస్టమ్స్ డ్యూటీ 2.5శాతం తగ్గింపు
- లిథియం బ్యాటరీలపై 21 నుంచి 13శాతానికి కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు
- సీనియర్ సిటిజన్స్ డిపాజిట్ లిమిట్ రూ.15 నుంచి 30లక్షలకు పెంపు
- 63వేల సొసైటీల డిజిటలైజేషన్ కోసం రూ.2,516 కోట్లు కేటాయింపు
- ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక విభాగం
- నిరుద్యోగుల కోసం పీఎం కౌశల్ పథకం
- స్వదేశీ ఉత్పత్తుల అమ్మకానికి యూనిటీ మాల్స్
- నీతి ఆయోగ్ మరో మూడేళ్లపాటు పొడిగింపు
- దేశంలో 50 టూరిస్ట్ స్పాట్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఫార్మారంగ అభివృద్ధికి ప్రత్యేక పథకం
- నేషనల్ హైడ్రోజన్ గ్రీన్ మిషన్‌కు రూ.19,700 కోట్లు కేటాయింపు
- విద్యుత్ రంగానికి రూ.35వేల కోట్లు కేటాయింపు
- దేశవ్యాప్తంగా కొత్తగా 50 ఎయిర్‌పోర్టులు, హెలిప్యాడ్‌ల నిర్మాణం
- 5జీ సేవల అభివృద్ధికి 100 ప్రత్యేక ల్యాబ్‌లు
- నేషనల్ డేటా గవర్నెన్స్ ద్వారా సులభతర కేవైసీ
- ఈ-కోర్టుల ప్రాజెక్ట్‌కు రూ.7వేల కోట్లు కేటాయింపు
- గిరిజన మిషన్ కోసం రూ.10వేల కోట్లు:
- ఏడాదికి అర్బన్ ఇన్ ఫ్రా ఫండ్ కోసం రూ.10వేల కోట్లు
- రూ.75వేల కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- ఎస్టీ వర్గాలకు రూ.15 వేల కోట్లు కేటాయింపు
- రైల్వేలకు రూ.2.40 లక్షల కోట్లు కేటాయింపు
- బడ్జెట్‌లో మూలధన వ్యయానికి రూ.10లక్షల కోట్లు కేటాయింపు
- పీఎం మత్స్యసంపద యోజనకు అదనంగా రూ.6వేల కోట్లు
- గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం రూ.15వేల కోట్లు

# సీతమ్మ పద్దులో.. మెరుపుల్లేవు! వరాల్లేవు..!

రూ.45.03 లక్షల కోట్లతో నిర్మలమ్మ ఎన్నికల పద్దు... ● భారీ ఆకర్షణలకు పోనీ కేంద్ర బడ్జెట్ ● ఆర్థిక సుస్థిరత, సమ్మిళిత వృద్ధికే ప్రాధాన్యం

- వజ్రాలు, బంగారం, వెండి ధరలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు
- ఆదాయ పన్ను పరిమితి పెంపు రూ.7లక్షలు
- వడ్డీలేని రుణాల పథకం కోసం రూ.13.7 లక్షల కోట్లు కేటాయింపు
- భారీగా తగ్గనున్న టీవీలు, మొబైళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు): ప్రధాని మోడీ చెప్పినట్లుగా ప్రపంచం యావత్తూ భారత్ బడ్జెట్ వైపు చూస్తుందన్న సూచనలు ఏవీ లేకుండా..ఎటువంటి మెరుపులు.. ఊరడింపులు.. కానరాని బడ్జెట్ ఆవిష్కృతం అయ్యింది. వరాలు కానీ, మాయలు కానీ లేకుండా సాదాసీదాగానే బడ్జెట్ కేటాయింపులు చేపట్టారు. ఎన్నికల కోసం ప్రత్యేకంగా ఎలాంటి తాయిలాలు ప్రకటించే ప్రయత్నం చేయలేదు.ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. అమృత కాలంలో ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్‌గా పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెడుతున్న బడ్జెట్ అని పేర్కొన్నారు. ఈసారి బడ్జెట్ రూపకల్పనలో ఏడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఆదాయపు పన్నుల్లో శ్లాబుల వంటి ఉత్సాహం కొంత ఊరటనిచ్చే అంశంగా చెప్పు కోవాలి. మొత్తంగా సాదాసీదాగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఐదోసారి తన 2023-2024 వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. పలురాష్ట్రాల ఎన్నికలను దృష్టి పెట్టుకుని ఉత్సాహకరంగా ఉంటుందన్న భావన లేకుండా ముందుకు సాగారు. ఆమె బడ్జెట్ ప్రసంగం గంటన్నర సేపు సాగింది. ఇకపోతే ఏడు ప్రాధాన్యతా అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన సాగిందని చెప్పారు. సమ్మిళిత వృద్ధి, చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు, మౌలిక సదుపాయలు- పెట్టు బడులు,సామర్థ్యాల వెలికితీత, స్వచ్ఛ పర్యావరణ అనుకూల అభివృద్ధి, యువశక్తి, విత్త విధానం ఆధారంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు నిర్మలాసీతా రామన్ ప్రకటించారు. ఎన్నో

మిగతా... 2లో

## రైల్వేకు భారీగా కేటాయింపులు

- బడ్జెట్‌లో రూ.2.4 లక్షల కోట్లు కేటాయింపు
- నాలుగు రెట్లు పెరిగాయన్న నిర్మల



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు): కేంద్ర బడ్జెట్‌లో రైల్వేలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పెద్ద పీట వేశారు. కొత్త రైల్వేల లైన్ల ఏర్పాటు, రైల్వేల ఆధునీకరణ, శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ల రాకతో బడ్జెట్‌ను భారీగా పెంచారు. దాదాపు ఓ దశాబ్దంలో అత్యధికంగా, గత ఏడాది కన్నా నాలుగు రెట్ల వరకు ఈ రైల్వే బడ్జెట్ ఉంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014లో అధికారం చేపట్టడానికి ముందు యూపీఏ ప్రభుత్వం చేసిన ఖర్చు కన్నా తొమ్మిది రెట్లు ఎక్కువ వ్యయం చేయబోతున్నట్లు నిర్మల తెలిపారు. పార్లమెంటులో నిర్మల సీతా రామన్ బ్జడెట్ ప్రసంగం చేస్తూ, 2013-14 బ్జడెట్‌లో

మిగతా... 2లో



### ప్రగతి రథానికి సప్త సూత్రావళి:

ఏడు ప్రాధాన్యతా అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన సాగిందని చెప్పారు. సమ్మిళిత వృద్ధి, చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు, మౌలిక సదుపాయలు-పెట్టుబడులు, సామర్థ్యాల వెలికితీత, స్వచ్ఛ పర్యావరణ అనుకూల అభివృద్ధి, యువశక్తి, విత్త విధానం ఆధారంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు.

## బంగారంపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

- మరింత ప్రియం కానున్న బంగారం ధరలు
- డిజిటల్ గోల్డ్‌గా మారిస్తే క్యాపిటల్ గెయిన్ పడదు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు): బడ్జెట్‌లో ఎక్సైజ్ సుంక పెరగడంతో బంగారం, వజ్రాల ధరలు పెరగనున్నాయి. అయితే బంగారాన్ని డిజిటల్ రూపంలోకి మార్చడం వల్ల లాభాలు ఉన్నాయి. ఒకవేళ మన దగ్గర ఉన్న బంగారం ఆభరణాలను డిజిటల్ గోల్డ్‌గా మార్చాలని భావిస్తున్నారా.. అలా చేస్తే.. దాన్ని క్యాపిటల్ గెయిన్స్‌గా పరిగణించరు. అలా మార్చిన బంగారం విలువపై పన్ను విధించరు. ఈ సంగతి స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బుధవారం ఆమె 2023-24 ఆర్థిక సంవత్సర బ్జడెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిజికల్ గోల్డ్‌ను ఎలక్ట్రానిక్ గోల్డ్‌గా మార్చుకుంటే దాన్ని ట్రాన్స్‌ఫర్‌గా గుర్తించరు. ఎటువంటి క్యాపిటల్ గెయిన్స్ పరిధిలోకి రాదు. దీన్ని ఎలక్ట్రానిక్ ఈక్విలెంట్ గోల్డ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ల ప్రోత్సా హంగా పరిగణిస్తారని చెప్పారు. బంగారం, వెండి, ప్లాటినం వంటి విలువైన లోహాలపై కస్టమ్స్ డ్యూటీ 20 నుంచి 25 శాతానికి పెంచారు. తాజా సవరణలో సోషల్

మిగతా... 2లో

## దేశ అభివృద్ధికి పునాది వేసేలా బడ్జెట్ రూపకల్పన

### అన్ని వర్గాల కలలను సాకారం చేసేలా బడ్జెట్

### శ్రీ అన్న పథకం అద్భుతమని ప్రకటించిన మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు): ఏడు అంశాలు ప్రాధాన్యంగా రూపొందించిన బడ్జెట్ కొత్త ఇండియాకు గట్టి పునాది అవుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందించారు. 2047 లక్ష్యంగా పథకాలు రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల కలలను సాకారం చేస్తుందని చెప్పారు. మహిళా సాధికారత కోసం నిధులు కేటాయించడంతో పాటు పీఎం విశ్వకర్మ ప్రోత్సాహకాన్ని ప్రకటించినట్లు చెప్పారు. రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు మరో ఏడాది పొడిగించామని అందుకోసం రూ.13.7 లక్షల కోట్లు కేటాయించామని అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రకటించిన శ్రీ అన్న పథకం అద్భుతమని మోడీ ప్రశంసించారు. ఉద్యానవన పంటలకు చేయూత అందిం చడంతో పాటు వ్యవసాయ స్టార్టప్‌లకు ప్రత్యేక నిధి కేటాయిం చిన విషయాన్ని మోడీ గుర్తు చేశారు. ఫార్మారంగం అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందన్న ఆయన.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు పాన్ కార్డును చేస్తామని



## దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు విద్య

- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- కెజి టూ పిజి లక్ష్యంతో పాఠశాలల అభివృద్ధి
- గంభీర్‌రావు పేటలో కొత్త క్యాంపస్‌క మంత్రుల ప్రారంభం
- ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి కార్యక్రమాలు లేవన్న మంత్రి కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,ఫిబ్రవరి1(ప్రజామంటలు): విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా విద్యకు పెద్దపీట వేశామన్నారు. కేజీ నుంచి పీజీ దాకా చక్కటి ప్రమాణాలతో బ్రహ్మాండమైన విద్యను అందిస్తున్నాం. మన పిల్లలను ప్రపంచంతో పోటీ పడే విధంగా తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

మిగతా... 2లో



## జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా శ్రీమతి యాస్మిన్ భాషా బాధ్యతల స్వీకరణ

జగిత్యాల ఫిబ్రవరి01 (ప్రజా మంటలు): జిల్లా నూతన కలెక్టర్ గా 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి శ్రీమతి యాస్మిన్ భాష సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధ్యతలు స్వీకరించారు.వనపర్తి జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న శ్రీమతి యాస్మిన్ భాష ను జగిత్యాల జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వనపర్తి జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలోనే నాగర్ కర్నూలు కలెక్టర్గా శ్రీమతి యాస్మిన్ భాష అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండే శ్రీమతి యాస్మిన్ భాషా గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ సంయుక్త కలెక్టర్ గా పని చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ కీలకంగా వ్యవహరించారు. రాజీవ్ విద్యా మిషన్ పిఓ గా, నారాయణ పేట రెవెన్యూ డివిజన్ అధికారి గానూ పని చేశారు.


## రూరల్ ఎంపీపీగా రాజేంద్రప్రసాద్ కొనసాగడానికి గ్రీన్ సిగ్నల్



జగిత్యాల ఫిబ్రవరి 1 (ప్రజా మంటలు): జగిత్యాల రూరల్ ఎంపీపీగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ కోటాలో గాజర్ల గంగారం ఎంపీపీగా నియామకం అయిన ప్పటికీ కొద్ది రోజుల్లో ఆయన మృతి చెందడంతో రూరల్ ఎంపీపీ స్థానం ఖాళీ కాగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎంపీటీసీలతో చర్చించి ఆనవాయితీగా పొలాస జనరల్ అభ్యర్థిగా గెలిచిన ఎంపీటీసీ పాలెపు రాజేంద్రకుమార్‌ను రూరల్ ఎంపీపీగా నియమించారు. ఇదిలా

మిగతా... 2లో

### ప్రజానాడి



# దేశ అభివృద్ధికి పునాది వేసేలా బడ్జెట్ రూపకల్పన

**మొదటి పేజీ తరువాయి..**

అంగీకరించనున్నట్లు మోడీ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. రైతులు ,గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించి నట్లు చెప్పారు. చారిత్రక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన్నందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు అని అన్నారు. విశ్వకర్మలకు తొలిసారి బడ్జెట్‌లో స్థానం దక్కిందని.. బ్జడెట్‌లో అనేక ప్రోత్సహాకాలు ప్రకటించామని మోడీ పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోడీ మాట్లాడారు. అమృత్ కాల్ లో ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్ భారతదేశ అభివృద్ధి కోసం బలమైన పునాదిని నిర్మిస్తుందని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్ పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలు, రైతులతో సహా అందరి ఆకాంక్షలను, కలలను నెరవేరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ భారత అభివృద్ధితోపాటు గొప్ప సంకల్పాన్ని నెరవేరుస్తుందన్నారు. మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకాన్ని ప్రారంభించామని.. మహిళా సాధికారత కోసం ఎన్నో చర్యలు చేపట్టినట్లు ప్రధాని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వివరించారు. దేశం కోసం కష్టపడి పనిచేసిన 'విశ్వకర్మ' ఈ దేశ సృష్టికర్త అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తొలిసారిగా 'విశ్వకర్మ' శిక్షణ, సహాయానికి సంబంధించిన పథకాన్ని బ్జడెట్‌లో తీసుకొచ్చినట్లు వివరించారు. విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ద్వారా సంప్రదాయ వృత్తుల వారికి చేయూతను అందించనున్నట్లు వివరించారు. ఈ బడ్జెట్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ గ్రోత్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్టక్చర్, గ్రీన్ జాబ్‌లను మరింత ప్రోత్సహించేలా స్థిరమైన భవిష్యత్తు కోసం రూపొందించినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. సాంకేతికత, కొత్త ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించామమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.. మహిళా స్వయం సహాయక సంఘాలు వారి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తాయి. ఇళ్లలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రత్యేక పొదుపు పథకం ప్రారంభించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

# సీతమ్మ పద్దులో.. మెరుపుల్లేవు! వరాల్లేవు..!

**మొదటి పేజీ తరువాయి..**

అంచనాల నడుమ వార్షిక బడ్జెట్‌ను ఆవిష్కరించారు. తరుము కొస్తున్న ఆర్థిక మాంద్యం.. వచ్చే ఏడాదిలో ఎన్నికలు.. ఈ నేపథ్యంలో తాయిలాల ప్రకటనా? ఆర్థిక క్రమశిక్షణా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్న నేపథ్యంలో ఎన్నో సవాళ్ల నడుమ బడ్జెట్‌ను ఆవిష్కరించారు నిర్మలా సీతారామన్. ఈ ఏడాది సమయంలో కేంద్ర ప్రభుత్వం ఖర్చులు, ఆదాయాలను తెలియజేసేదే ఈ బ్జడెట్. అమృత కాలంలో ఇది తొలి బడ్జెట్ అని చెప్పారు నిర్మలా సీతారామన్. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. వృద్ధి



రేటు ఈ ఏడాది 7 శాతంగా వస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసినట్లు చెప్పారు. గత9 సంవత్సరాల్లో తలసరి ఆదాయం రెట్టింపైందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సంక్షేమమే లక్ష్యంగా బ్జడెట్‌ను తీసుకొచ్చినట్లు నిర్మలమ్మ వివరించారు. తొమ్మిదేళ్లలో దేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని ఆమె చెప్పారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలతో పాటు 157 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటుకు ప్రకటించారు. ఏకలవ్య పాఠశాలల్లో 38,800 టీచర్ల నియామకం చేపట్టనున్నారు. మహిళా సాధికారత దిశగా భారత్ కృషి చేస్తోందిని అన్నారు. వ్యవసాయ రంగానికి రుణ, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 11.7కోట్ల టాయిలెట్స్ నిర్మించాం. 2047 లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నా మన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో ఉందని, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించామన్నారు. ప్రస్తుత ఏడాదికి వృద్ధి రేటు 7శాతంగా అంచనా వేశారు. 9 ఏళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయ్యింది. 102 కోట్ల మందికి కొవిడ్ వ్యాక్సిన్ అందించాం. ఆత్మనిర్భర్ భారత్‌తో చేనేత వర్గానికి లబ్ది చేకూరిందని వివరించారు. బడ్జెట్ ప్రసంగాన్ని 11.00 గంటలకు ప్రారంభించిన మంత్రి పన్నెండున్నర గంటలకు ముగించారు. వచ్చే 25 ఏళ్ల అమృతకాలానికి ఈ బడ్జెట్ పునాదిగా అభివర్ణించారు. పారదర్శకమైన సమీకృత అభివృద్ధికి ఈ బడ్జెట్ నాందిగా పేర్కొన్నారు. వచ్చే 25 ఏళ్లు భారత్‌ను అగ్రదేశంగా నిలబెట్టేందుకు ప్రణాళికలను.. కళ్లకు కట్టేలా వివరిస్తూ పద్దును సమర్పించారు నిర్మలా సీతారామన్.. దేశ వృద్ధి రేటు శరవేగంగా పెరుగుతోందని, భారత్ ఆర్థిక వృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు అయ్యింది. ఉపాధి అవకాశాలను పెంపొందించడమే ఈ బడ్జెట్ టార్గెట్ అని పేర్కొన్నారు. మురుగునీటి వ్యవస్థపై పెద్ద ప్రకటన చేశారు. 'మ్యాన్ హోల్ టు మెషీన్ మోడ్ ' ద్వారా దేశవ్యాప్తంగా అన్ని మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేసేందుకు యంత్రాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. పలు వస్తువులపై కస్టమ్స్ డ్యూటీ తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. టీవీ ప్యానెళ్లపై కస్టమ్స్ డ్యూటీ 2.5శాతం తగ్గించింది. టీవీలు, మొబైళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు భారీగా తగ్గనున్నాయి. వేతనజీవులకు కేంద్రం ఊరట లభించింది. ఆదాయ పన్ను పరిమితి పెంపు రూ. 7లక్షల వరకు పన్ను మినహాయింపును ఇచ్చింది.. రాష్ట్రాలకు వడ్డీలేని రుణాల పథకం మరో ఏడాది పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. వడ్డీ లేని రుణాల పథకం కోసం రూ. 13.7లక్షల కోట్లు కేటాయిస్తున్నామని అన్నారు. రైల్వేకు రూ. 2.4లక్షల కోట్లు ఇస్తున్నామని తెలిపారు. 2013-14తో పోలిస్తే రైల్వేలకు 9 రేట్ల నిధులు కేటాయించామ న్నారు. 'పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కింద ఏటా రూ. 10 వేల కోట్లు. పీఎం ఆవాస్ యోజనకు రూ. 79 వేల కోట్లు. కీలకమైన వంద మౌలిక వసతుల ప్రాజెక్టులకు రూ. 75 వేల కోట్లు. మూలధన వ్యయాలు మొత్తం రూ. 10 లక్షల కోట్లు కేటాయిస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కొత్తగా ఇల్లు కొనాలనుకునే వారికి మోడీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. పీఎం ఆవాస్ యోజన పథకానికి బ్జడెట్ లో నిధులు భారీగా పెంచింది. గతేడాది ఈ పథకానికి రూ. 48వేల కోట్లు కేటాయించగా.. ఈ సారి ఆ మొత్తాన్ని 66శాతం పెంచింది. ప్రస్తుత బ్జడెట్ లో రూ. 79వేల కోట్లు కేటాయించింది. వడ్డీ రేట్ల పెరుగుదలతో సందిగ్ధంలో పడ్డ గృహ కొనుగోలుదారులకు కేంద్రం ప్రకటన ఊరటనిచ్చింది. కేంద్రం తాజా నిర్ణయంతో పీఎం ఆవాస్ యోజన కింద మరింత మందికి లబ్ది చేకూరనుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రజలకు రుణాలపై సబ్సిడీ ఇస్తుంది. మూడు లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులు. పీఎం ఆవాస్ యోజనలో భాగంగా ప్రభుత్వం మూడు విడతలుగా రూ. 2.50 లక్షల సాయం అందిస్తుంది. మొదటి విడతలో రూ. 50 వేలు, రెండో విడతలో రూ. 1.50 లక్షలు, మూడో విడతగా కొ. 50 వేలు ఇస్తారు. మొత్తం రూ. 2.50 లక్షల సబ్సిడీలో ఒక లక్ష సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం మిగిలిన 1.50 లక్షలు మంజూరు చేస్తుంది. బడ్జెట్‌లో కేంద్రం రైల్వేలకు రికార్డు స్థాయి కేటాయింపులు చేసింది. రైల్వేల అభివృద్ధికి రూ. 2.4లక్షల కోట్ల నిధులు ఇచ్చింది. 2013 -14తో పోలిస్తే రైల్వేలకు కేటాయించిన నిధులు 9 రెట్లు ఎక్కువ. కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇక మౌలిక వసతుల అభివృద్ధికి 33 శాతం ఎక్కువగా నిధులతో పాటు మూలధనం కింద రూ. 10లక్షల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు.

బడ్జెట్‌లో డిజిటల్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. చిన్నారులు, యుక్త వయస్సు వారి కోసం నేషనల్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. నాణ్యమైన పుస్తకాల లభ్యతను సులభతరం చేయడం కోసం దీనిని అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. భౌగోళిక, భాషాపరమైన, కళలపరంగా, అన్ని స్థాయుల్లో పుస్తకాలను ఇది అందుబాటులోకి ఉంచుతుంది. 'యువత కోసం పంచాయతీ, వార్డు స్థాయిల్లో ఫిజికల్ లైబ్రరీలు ఏర్పాటుకు రాష్ట్రాలకు ప్రోత్సాహం అందిస్తాం. నేషనల్ డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని పొందేందుకు కావాల్సిన మౌలిక వసతులకు తోడ్పాటు అందిస్తాం' అని వెల్లడించారు. రానున్న మూడు సంవత్సరాలకు 740 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు. అందుకోసం 38,800 మంది టీచర్లు, సహాయక సిబ్బందిని తీసుకుంటామన్నారు. ఈ పాఠశాలల కింద 3.5 లక్షల గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గ్లోబల్ హబ్ ఫోర్ మిల్లెట్స్ కింద మిలలెట్స్‌లో భారతదేశం చాలా ముందుంది. రైతులకు పౌష్టికా హారం, ఆహార భద్రత, ప్రణాళిక కోసం మిలెట్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీఅన్నా రాడి, శ్రీఅన్నా బజ్రా, శ్రీఅన్నా రందానా, కుంగ్ని, కుట్టు అన్ని ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. మినుముల్లో రైతుల సహకారం ఎంతో ఉందని, శ్రీ అన్నను హబ్‌గా మార్చేందుకు కఅషి చేస్తున్నామన్నారు. శ్రీఅన్న నిర్మాణానికి హైదరాబాద్‌లోని రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి చాలా సాయం అందుతోంది. 2023-24 సంవత్సరానికి రూ. 20 లక్షల కోట్ల రుణ లక్ష్యం నిర్దేశిరచబడింది. వ్యవసాయ రంగానికి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. త్వరలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. భారతదేశం ఏ 100 ద్వారా దేశం ప్రపంచవ్యాప్తంగా బలోపేతం అవుతుంది. గ్రామీణ మహిళల కోసం 81 లక్షల స్వయం సహాయక సంఘాలకు సహాయం లభించింది. ఇక ముందు ఇది మరింత పెరుగుతుంది. క్రాఫ్ట్, ట్రేడ్‌లో పనిచేస్తున్నవారికి, కళ, హస్తకళలకు సహకరించేందుకు పీఎం విశ్వ కర్మ కౌశల్ సమ్మాన్ తీసుకొస్తున్నాం. స్వావలంబన భారతదేశానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు. దీని ద్వారా ఆర్థికంగా చేయూత అందించడమే కాకుండా వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడంపై దఅష్టి సారించి వారికి సామాజిక భద్రత కల్పించారు. మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహిస్తాం. శతాబ్దాల తరబడి తమ స్వహస్తాలతో సంప్రదాయబద్ధంగా పని చేసేవారిని విశ్వకర్మ అనే పేరుతో సంబోధిస్తున్నారు. తొలిసారిగా వారికి సహాయ ప్యాకేజీని నిర్ణయించారు. వాటిని వీ?వీజు చైన్‌తో అనుసంధానించే పని జరుగుతుంది. గరీబ్ కళ్యాణ్ అన్న యోజనలో రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేశాం. 2014 నుంచి నిరంతరంగా చేస్తున్న కృషి వల్ల ప్రపంచంలోనే 10 నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. పీఎం సురక్ష, పీఎం జీవన్ జ్యోతి యోజన ద్వారా కోట్లాది మందికి లబ్ధి చేకూరుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.

ప్రభుత్వం 220 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్‌లను అందించాం. 44.6 కోట్ల మంది ప్రజలు పీఎం సురక్ష, పీఎం జీవన్ జ్యోతి యోజన ద్వారా పొందారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కోట్లాది మంది రైతులు లబ్ది పొందుతున్నారు. ప్రజా భాగస్వామ్యంతో ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ ద్వారా ముందుకు సాగింది. 28 నెలల్లో 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు ఇచ్చాం అంటే చిన్న విషయం కాదన్నారు నిర్మలా సీతారామన్. గత కొన్నేళ్లలో భారత ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు అయిందని ఆర్థిక మంత్రి తెలిపారు. తలసరి ఆదాయం ఏటా రూ. 1.97 లక్షలకు చేరుకుంది. భారత ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే మరింత వ్యవస్థీకృతమైంది. దీని ప్రభావం ప్రజల జీవన స్థితిగతులపై కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ రేటు దాదాపు 7 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ . ఉపాధి అవకాశాలను పెంపొందించాలనేది ప్రభుత్వ ప్రత్యేక దృష్టి భారతదేశం నుండి జి 20 అధ్యక్ష పదవి ఒక పెద్ద అవకాశం. ఇది భారతదేశ బలాన్ని చూపుతుందన్నారు. బడ్జెట్ కేటాయింపులు చెబుతున్నప్పుడు ప్రధాని సహా మంత్రులు, ఎంపిలు బల్లలు చరిచారు.

# రూరల్ ఎంపీపీగా రాజేంద్రప్రసాద్ కొనసాగడానికి గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా ఇటీవల పలువురు బీసీ ఎంపిటిసిలు ఎంపీపీ స్థానాన్ని ఓసి అభ్యర్థితో భర్తీ చేయడాన్ని తప్పుపడుతూ గాజర్ల గంగారం స్థానంలో తిరిగి బీసీకే అవకాశం ఇవ్వాలని చర్చించుకోగా ఇట్టి విషయము ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టి కి రాగా టిఆర్ఎస్ ఎంపీటీసీలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి జగిత్యాల అర్బన్ ఎంపీపీ మృతి చెందినప్పుడు ఎస్సీ స్థానాన్ని మూలాసపు లక్ష్మి ని (బిసి) నియమించడం జరిగిందని గుర్తు చేసినట్లు సమాచారం. ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఎంపీపీకి ఎన్నికలు నిర్వహించినట్లయితే యధావిధిగా నిబంధనలు పాటించడం జరుగుతుందని లేనట్లయితే వైస్ ఎంపీపీ గా ఉన్న వ్యక్తిని ఎంపీపీగా చేయడం ఆనవాయితీగా వస్తుందని వారికి సర్ది చెప్పారు. దీంతో కొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలను దృష్టి యందుంచుకొని ఎంపిటీసీలు సైతం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంతో బిసి రాగాన్ని ఆలపించేవారు సైతం ఎమ్మెల్యే సూచనలకు ఒప్పుకున్నట్లు సమాచారం .దీంతో వైస్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్ కొనసాగడానికి మార్గము సుగమం అయినట్లు తెలుస్తోంది.




జగిత్యాల : మండల ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన చౌడారపు గంగాధర్.



# 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు


## అధికారులతో సమీక్షించిన స్పీకర్ పోచారం

హైదరాబాద్,ఫిబ్రవరి1(ప్రజామంటలు): ఈ నెల 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల హుందా తనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా జరిగేం దుకు ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్‌శాఖ అధికారులతో శాసనసభలో బుధవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజన్‌కుమార్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ సమావేశాల పనితీరు దేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు వేగంగా సమాధానం ఇవ్వాలని సూచించారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపాలన్నారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్‌లో అందించాలని చెప్పారు. సమావేశాలు జరిగే రోజుల్లో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని, ప్రతి శాఖ తరఫున ఓ నోడల్ అధికారిని నియమించాలన్నారు. శాసనసభ కమిటీలకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. శాసనసభ పరిసరాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని సూచించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అద్భుతమైన పథకాలను అమలు చేస్తోందన్న ఆయన.. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వానికి పేరును తీసుకువస్తున్నారన్నారు. సభ ప్రశాంతంగా జరగాలంటే పరిసరాలు ప్రశాంతంగా ఉండాలన్నారు. శాసనసభ సమావేశాల కోసం పాస్‌లు జారీ చేయాలని, పాస్‌లు ఉన్న వారినే అనుమతించాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మండలి విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, లెజిస్లేటివ్ సెక్రెటరీ నరసింహాచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు రామకృష్ణారావు, అరవింద కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్ల కేటాయింపులో నిర్లక్ష్యం

**మరోమారు విమర్శలు గుప్పించిన ఆకునూరి మురళి**

హన్మకొండ, ఫిబ్రవరి1 (ప్రజామంటలు) :రాష్ట్ర ప్రభుత్వం హన్మకొండ పట్టణంలోని బాల సముద్రం దగ్గర 540 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని, ఈ ఇండ్లు కట్టడం పూర్తయి 5 సంవత్సరాలైనా పేద ప్రజలకు ఇంకా ఎందుకు పంచట్లేదని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లున్న స్థలాల పక్కనే దాదాపుగా 300 కుటుంబాలు మురికి కూపాల్లో నివసిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మొత్తం ఇలాంటి ఇండ్లు లక్ష వరకు ఉన్నాయని, వాటిని ప్రజలకు పంచకుండా ఓంలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గత కొన్ని రోజులుగా లబ్దిదారులకు డబుల్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలియజేస్తున్నారు.



**జగిత్యాల పట్టణంలో యావర్ రోడ్డులో రోడ్డు ప్రమాదం..**

ట్రాక్టర్ - ద్విచక్ర వాహనం ఢీ., పట్టణానికి చెందిన ఇనుగుర్తి భూమయ్య అనే వ్యక్తి మృతి...

# రైల్వేకు రూ.2.4 లక్షల కోట్లు కేటాయింపు

**మొదటి పేజీ తరువాయి..**

రైల్వేలకు కేటాయించినదాని కన్నా తొమ్మిది రెట్లు, అంటే రూ. 2.4 లక్షల కోట్లు 2023-24 బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. రైల్వేల అభివృద్ధికి దోహదపడే మరొక పథకాన్ని కూడా ఆమె ప్రకటించారు. 100 క్రిటికల్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్సను ఏర్పాటు చేయనున్నట్లు, వీటి కోసం రూ. 75,000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నౌకాశ్రయాలు, బొగ్గు క్షేత్రాలు, ఎరువుల కంపెనీలు, ఆహార ధాన్యాల గోదాములు వంటివాటిని అనుసంధానం చేస్తూ ఈ ప్రాజెక్టులను నిర్మిస్తారు. రూ. 15,000 కోట్ల పెట్టుబడులను సేకరించేందుకు ప్రైవేట్ రంగం సహకారం కూడా తీసుకుంటారు. ఇదిలావుండగా, మంగళవారం పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సర్వే నివేదిక రైల్వేలను అభినందించిన సంగతి తెలిసిందే. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ప్రయాణికులు, సరుకు రవాణా రంగాల్లో రైల్వేలు తిరిగి కోలుకున్నాయని ఈ నివేదిక తెలిపింది. మరోవైపు ప్రభుత్వం కూడా రైల్వేలకు తగిన నిధులను అందజేసినట్లు పేర్కొంది.

# బంగారంపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

**మొదటి పేజీ తరువాయి..**

వెల్ఫేర్ సర్‌చార్జి (ఎస్‌డబ్ల్యూఎస్) తొలగించారు. ఇక అగ్రికల్చరల్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ సెస్ (ఏఐడీసీ) యథాతథంగా కొనసాగుతుంది. కస్టమ్స్ డ్యూటీ పెంపు 2023 ఫిబ్రవరి రెండో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. గతేడాది బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్.. కట్ లేదా పాలిష్డ్ డైమండ్లపై దిగుమతి సుంకం 7.5 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించి వజ్రాల వ్యాపారులకు రిలీఫ్ కల్పించారు. కానీ బంగారంపై దిగుమతి సుంకం యథాతథంగా కొనసాగించడం బులియన్ మార్కెట్ వర్గాలను నిరుత్సాహ పరిచింది. ఇదిలా ఉంటే ఇంతకుముందు అమల్లో ఉన్న బంగారం దిగుమతి సుంకం 10.75 నుంచి 15 శాతానికి పెంచుతూ గత జూలైలో కేంద్రం నిర్ణయం తీసుకున్నది. బంగారంపై బేసిక్ కస్టమ్ డ్యూటీ (బీసీడీ) 7.5 నుంచి 12.5 శాతానికి పెంచారు. ఏఐడీసీ యథాతథంగా 2.5 శాతంగా కొనసాగించారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

**మొదటి పేజీ తరువాయి..**

రాష్ట్రంలోని నేతన్నలకు జీఎస్టీ రాయితీలు, ప్రత్యేక ప్రోత్సాహాలు ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. బడ్జెట్‌లో రైతులకు సంబంధించిన నిధుల్లో భారీగా కోత పెట్టారన్న హరీష్.. ఎరువుల సబ్సిడీలు తగ్గించడంతో పాటు గ్రామీణ ఉపాధి హామీ నిధుల్లో కోత పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన పన్ను మినహాయింపులు కూడా ఏమీ ఆశాజనకంగా ఏమీ లేదన్న హరీష్ ఇది కేవలం భ్రమల బ్జడెట్ అని అన్నారు.

# మారుతున్న బడుల రూపురేఖలు

## రూ.7,289 కోట్లతో 9123 సర్కారు బడులను బాగుచేశాం

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి**

హైదరాబాద్,ఫిబ్రవరి1(ప్రజామంటలు): మన ఊరు/బస్తీ-మన బడి కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల రూపురేఖలు మారుతున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిందని తెలిపారు. మన ఊరు/బస్తీ-మన బడి మొదటి దశలో భాగంగా రూ. 7,289 కోట్లతో 9123 సర్కారు బడులను మెరుగు పరిచామన్నారు. హైదరాబాద్ సనత్‌నగర్, కంటోన్మెట్ నియోజకవర్గాల్లో మన బస్తీ-మన బడి నిధులతో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాలలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో రాష్ట్రంలోని 26,095 సర్కార్ బడుల రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. నాణ్యమైన బోధన, భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని వెల్లడించారు. ప్రైవేటు స్కూళ్లకు వెళ్లే పిల్లలు సైతం గవర్నమెంటు బడికి వచ్చేలా సకల వసతులు కల్పించామన్నారు. గురుకుల స్కూళ్లలో ఒక విద్యార్థిపై రూ. లక్ష 25 వేలు ఖర్చుచేస్తున్నామని తెలిపారు. విదేశీ విద్యకోసం వెళ్లే విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. స్కూళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు క్రీడలపై సిబ్బంది దృష్టిపెట్టాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడుల్లో ప్రవేశాల సంఖ్య పెరిగేలా సిబ్బంది నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు.

# దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు విద్య

(మొదటి పేజీ తరువాయి)

గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీ టు పీజీ క్యాంపస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేజీ టు పీజీ వరకు ఒకే ఆవరణలో నెలకొల్పుతామని 2004లోనే కేసీఆర్ చెప్పారు. ఆనాటి మాట కేసీఆర్ నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు స్థాపించాం అని కేటీఆర్ తెలిపారు. గురుకుల విద్యార్థులకు సంబంధించి ఒక్కొక్కరిపై రూ. లక్షా 20 వేలు ఖర్చు పెడుతున్నాం. విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు. విద్య ద్వారా సమకూరే జ్ఞానాన్ని ఎవరూ కూడా తస్కరించలేరు. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు- మన బడి పేరిట రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను మూడు దశల్లో అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ పుట్టి ఎనిమిదిన్నరేండ్లు అవుతుంది. 75 ఏండ్ల స్వతంత్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని తెలంగాణలో తీసుకుపోతున్నాం. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం,



పరిశ్రమలు, వాణిజ్య రంగాల్లో వేలు పెట్టి చూపే పరిస్థితి లేదన్నారు. ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా, అభివృద్దే మా కులం, సంక్షేమమే మా మతం, జనహితమే మా అభిమతం అనే దిశగా ముందుకు పోతున్నాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.. విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతోనే మన ఊరు -మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అని కేటీఆర్ పేర్కొన్నారు. నాయకుడికి మనసు ఉంటే ఎలాంటి పనులు జరుగుతాయనడానికి ఇలాంటి కార్యక్రమాలే నిదర్శనం. డైనింగ్ హాల్ అద్భుతంగా నిర్మించారు. తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను మనం గుర్తు చేసుకోవాలి. ఆయన పేరిట ఇప్పటికే ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అని పెట్టుకున్నాం. ఈ పాఠశాలకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ సూచించారు. గంభీరావుపేటలో నిర్మించిన కేజీ టూ పీజీ క్యాంపస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కసిలి మంత్రి కేటీఆర్ ప్రారంభించాక, ఇరువురు నేతలు క్యాంపస్‌లో కలియతిరిగారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీతోపాటు వివిధ విభాగాలను పరిశీలిం చారు. సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 22 పాఠశాలలను కూడా ప్రారం భించను న్నారు. 'మన ఊరు- మన బడి'లో భాగంగా రాష్ట్రంలోనే తొలి కేజీ టూ పీజీ క్యాంపస్ గంభీరావుపేటలో రూపుదిద్దుకున్నది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒకే చోట కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామన్న సీఎం కేసీఆర్ హామీ మేరకు మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ, కార్పొరేట్ సంస్థల సహకారంతో గంభీరావుపేటలో ఆరెకరాల విస్తీర్ణంలో ఆధునిక సముదాయం నిర్మాణ మైంది. రహేజా కార్ప్ ఫౌండేషన్, మైండ్‌స్పేస్ రిట్, యశోద హాస్పిటల్, ఎమ్మార్ఎఫ్, డీవీస్ ల్యాబ్, గివ్ తెలంగాణ, గ్రీన్‌కో సహకారంతో 3కోట్లతో సకల వసతులతో దీనిని నిర్మించారు. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో ఎడ్యుకేషన్ హబ్‌లా నిర్మాణాలు పూర్తి చేశారు. 250 మంది చిన్నారులకు సరిపడేలా అంగన్‌వాడీ కేంద్రం.. చిన్నారులకు ప్రీ ప్రైమరీ, క్రీడా మైదానంతో పాటు ప్రైమరీ, ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలతో పాటు పీజీ కళాశాలకు అనుగుణంగా భవన సముదాయాలు సిద్ధం చేశారు. అంతే కాకుండా ప్రాంగణంలో డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రం, వెయ్యి మంది ఒకే సారి కూర్చొని తినేలా డైనింగ్ హాల్ ఏర్పాటు చేశారు.

జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా షేక్ యాస్మీన్ భాషా ను ప్రభుత్వము నియమించినది. వనపర్తి జిల్లా కలెక్టట్ పని చేశారు.





వరంగల్ జిల్లా నాలుగవ పోలీస్ పటాలం ఆధ్వర్యంలో జొక్కలోది ప్రాంతంలో నూతనంగా నిర్మించిన పోలీస్ ఫైరింగ్ రేంజ్ ను బెటాలియన్స్ అదనపు డీజీపీ స్వాతి లాక్ర ప్రారంభించారు. పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి. రంగనాథ్, వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, పిటిసి ప్రిన్సిపాల్ పూజ

## శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులుగా మొగిలిపాలెం రాంబాబు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణకే తలమానికమైన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న మొగిలిపాలెం రాంబాబు పదోన్నతిపై ప్రధాన అర్చకులుగా నియమించబడ్డారు.





సంబంధిత దేవాదాయ ధర్మాదాయ శాఖ నియామక పత్రాన్ని ఈవో కిషన్ రావు, ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి చేతుల మీదుగా అందుకున్నారు. రాంబాబు నిత్యం భక్తులతో, ప్రజలతో మమేకమై శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్లకు అనునిత్యం పూజలు చేస్తూ అందరి మన్ననలు పొందారు. దేవాలయంలో సేవలందిస్తున్న రాంబాబుకు పదోన్నతి రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ%ౌ%. వీరభద్రస్వామి ఆశీస్సులతో మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, అర్చకులు వీరభద్రయ్య, శివకుమార్, శరత్చంద్ర సిబ్బంది సందీప్, శ్రీధర్, రాజు లు అభినందనలు తెలియజేశారు.




హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఐకేపి, వివోఏ సంఘాల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వివోఏ ల బస్ కు జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, కూతురు శేఖర్, బారాస నాయకులు, తదితరులు

## జగిత్యాల కలెక్టర్ జి. రవి నాయక్ మహబూబ్ నగర్‌కు బదిలీ

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి మహబూబ్ నగర్ కు బదిలీ కాగా ఈరోజు వారిని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో



మర్యాదగా కలిసి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో వారి కృషి అభినందనీయం అని కొనియాడారు.

# మన ఊరు మన బడితో ప్రభుత్వ బడులకు మహర్దశ

**ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యం**

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

వరంగల్ ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు-మన బడి', 'మన బస్తీ-మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామంలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పునః నిర్మాణం చేసిన పాఠశాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వరంగల్ జిల్లాలో 26,హనుమకొండ జిల్లాలో 28 పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమంలో తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. తొలి విడతలో ఎంపిక చేసిన పాఠశాలల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్‌షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, హైస్కూళ్లల్లో డైనింగ్‌హాల్స్, విద్యుత్తు సౌకర్యం, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు.ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రామాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొనసాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడిందన్నారు. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాయి. ప్రభుత్వ పాఠశాలలో



విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి. ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మన పాఠశాలలు అభివృద్ధికి సిఎం కేసీఆర్ కృషిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకులపల్లి మనోహర్, సుంకరి మనీషా శివ, గద్దె బాబు, జడ్పీటిసి పోలీస్ ధర్మారావు,అదనపు కలెక్టర్ శ్రీవాత్స కోట, డీఈఓ డి. వాసంతి, జిల్లా సెక్టరియల్ అధికారి సుదీర్ బాబు, పి.ఎస్.సి.ఎస్. చైర్మన్ దొంగల రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం, స్కూల్ చైర్మన్ డి.అశోక్,ప్రత్యేక అధికారి మురళీధర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, పంచాయతీ రాజ్ శాఖ ఈ.ఈ. శంకరయ్య, ఎం.ఈ.ఓ. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు స్వరూప, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పూరులో "కుండ చికెన్ కుమార్" సినిమా ప్రారంభోత్సవం

**నేడే శ్రీ పంచముఖ హనుమాన్ సన్నిధిలో సినిమా ముహూర్తం**

**హాజరుకానున్న సినీనటి, నిర్మాత జీవిత రాజశేఖర్**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన డా. గద్ద కుమారస్వామి ఒగ్గు కథా కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖలో డాక్టరేట్ డిగ్రీ, లండన్ లో ఫిలిమ్ మేకింగ్ డిగ్రీని పూర్తి చేశారు. ఆయన దర్శకత్వంలో నేను బతికే ఉంటాను, చిట్టి ది మిస్సింగ్ గర్ల్ లాంటి షార్ట్ ఫిలిమ్స్, డాక్యుమెంటరీ వచ్చాయి. పలు అవార్డులను కూడా అందుకున్నారు. అనేక దేశాలు తిరిగి వందలాది నాటకాలకు దర్శకత్వం వహించి ప్రదర్శించారు. ఇప్పుడు తెలంగాణ ఆత్మని, తెలంగాణా మట్టి పరిమళపు భావోద్వేగాన్ని కథగా మలిచి వెండితెర మీద ఆవిష్కరించాలని, "కుండ చికెన్ కుమార్" (ప్యూర్ వెజిటేరియన్) ఫీచర్ ఫిలిమ్ కి దర్శకత్వం వహించ బోతున్నారు. ఈ సినిమా నిర్మాతలుగా హుస్నాబాద్ నియోజకవర్గం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి (ఎల్ టి ఆర్ మీడియా హౌస్), కొప్పూరు గ్రామ వాస్తవ్యులు గద్ద కుమారస్వామి (సింగరేణి రిటైర్డ్), మేచినేని శ్రీనివాస్ రావు (శ్రీకో మీడియా హౌస్) నిర్మించి వెండి తెరకు పరిచయం కాబోతున్నారు. ఈ చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులందరూ హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందినవారే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ సినిమా ప్రారంభోత్సవ పూజ కార్యక్రమానికి అతిథులుగా జీవిత రాజశేఖర్ (సినీ నటి, నిర్మాత), అనిల్ కుర్మాచలం (చైర్మెన్, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్), నక్క రాహుల్ యాదవ్ (సినీ నిర్మాత), విజయ్ యాదవ్ (ప్రముఖ సినీ నటులు) హాజరు కాబోతున్నారని కుమారస్వామి తెలిపారు.

# లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం చార్టర్ నైట్ వేడుక

**జనగామ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ ఏలికట్టే నరేందర్ అధ్యక్షతన స్థానిక కెమిస్ట్రీ భవన్ లో నిన్న రాత్రి చార్టర్ నైట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రభోదించే లయన్స్ సంస్థ సభ్యులు కావడం గర్వకారణ అన్నారు. ప్రత్యేకించి ప్రపంచంలో ఎక్కడ పకృతి వైపరీత్యాలు జరిగినా వెంటనే స్పందించే లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ కు మిలీనియం సభ్యులు మొత్తం తమ వంతు విరాళాలు ఇచ్చి సభ్యత్వాన్ని కలిగి ఉండడం అభినందనీయం అన్నారు. ఇట్టి కార్య క్రమంలో మొదటగా చార్టర్ సభ్యులు మరియు పూర్వ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ లవకుమార్ రెడ్డి క్లబ్ సబ్యులు చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా ఏనుగు నర్సిరెడ్డి, కో చైర్మెన్ గా గాదె నర్సింహులు వ్యవరించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ కోశాధికారి మేడే పూర్ణ చందర్ జిల్లా నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, కొర్రెముల యాదగిరి, శ్రీరామ్ శ్రీనివాస్, కృష్ణ జీవబజాజ్, రీజియన్ చైర్మన్ లు దోర్నాల వెంకటేశ్వర్లు, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, డా. చంద్రశేఖర ఆర్య, డా. డి.అజిత్ కుమార్, ఎన్. సుధాకర్ రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, ఎం. అశోక్, కర్రే కృష్ణ,




కడకంచి మధుసూదన్, జి. బిక్షపతి, రంగరాజు ప్రవీణ్ కుమార్, యాట వెంకన్న, బైరు వెంకటేశ్వర్లు, బాల రాజు, దాసరి సుమన్, బి. నాగరాజు, బి. బిక్షపతి, గాదె వెంకటేశ్వర్లు, ఉమాకార్ లక్ష్మణ్, జిల్లా శ్రీను వివిధ క్లబ్ ల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# వేతన జీవులను వంచించిన కేంద్ర ప్రభుత్వం

**టిఎస్ యుటిఎఫ్**



**జనగామ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమంజసం కాదని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయ పడుతుంది. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తివేయటానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. పరోక్ష పన్నుల ద్వారా వేతనాలనుండి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయటమే అర్థరహితం. కార్పోరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ 5.00 నుండి రూ 7.00 లక్షలకు పెంచారు కానీ కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరం. తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ 2.50 లక్షల నుండి రూ 3.00 లక్షలకు పెంచటం నామ మాత్రమే. పొదుపు మొత్తాలపై రాయితీని రూ 1.50 లక్షలను అలాగే కొనసాగించారు. 2014 కు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి డిమాండ్ చేసిన స్టాండర్డ్ డిడక్షన్ రూ 5.00 లక్షలు గానీ పొదుపు మొత్తాలపై రూ 3.00 లక్షలకు పెంచాలన్న డిమాండ్ కానీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళ తర్వాత కూడా అమలు చేయలేదు. స్లాబు రేట్లు సవరణ కూడా స్వల్పంగానే ఉంది. ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏమాత్రం తగ్గే అవకాశం లేదు. గృహ నిర్మాణానికి ప్రోత్సాహం లేదు. మొత్తంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతుంది.

కృతజ్ఞతలతో....
పి. చంద్రశేఖర్ రావు
టిఎస్ యుటిఎఫ్. అధ్యక్షుడు, జనగామ

జనగామ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ జనగామ ఐఏఎస్ ప్రఫుల్ దేశాయ్ కి బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షులు గోపాల్ దాస్ ఉపేందర్ .



**డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం**

# ప్రారంభించిన పుట్ట మధు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఉచిత మధ్యాహ్న భోజనం బీ ఆర్ ఎస్



పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రారంభించారు భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని మాట్లాడుతూ.... 40 ఏండ్లు దోచుకున్నది దాచుకున్నరే తప్ప కాంగ్రెస్ వాళ్లు ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు భూపాలపల్లి కి తరలిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను తిరిగి మహాదేవపూర్ లో ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని ప్రజాసంఘల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు, కళాశాలలో వృత్తి విద్య శిక్షణ కోర్సు నేర్పించిన యువతికి పారితోషికంగా సర్పంచ్ శ్రీపతి బాపు 20 వేల నగదు పుట్ట మధు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అన్నదాత పుట్ట మధు మరియు జక్కు శ్రీ హర్షిని లను కళాశాల అధ్యాపక బృందం తరపున ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మహిళ మంథని నియోజకవర్గ అధ్యక్షులు కేదారి గీత వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, ఎంపిటిసిలు రమాదేవి రేవెల్లి మమత, మండలం యూత్ అధ్యక్షుడు అలీ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కూర తోట రాకేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పిఆర్టియు 2023 డైరీని జిల్లా పరిషత్ జగిత్యాల చైర్పర్సన్ దావ వసంత చేతుల మీదుగా ఆవిష్కరింప చేసిన జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగరావు. పాల్గొన్న జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మరియు జెడ్పి సీఈవో రామానుజాచార్యులు తదితరులు

# పేద ప్రజల పొట్ట కొట్టే బడ్జెట్ ఇది

**దేవీ ప్రసాద్**



**హైదరాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల పొట్ట కొట్టి ఆదాని అంబానీలకు పంచే విధంగా ఉందని తెలంగాణ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్. విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశపరిచింది ఉద్యోగుల కార్మికుల డిమాండ్లను పక్కకు పెట్టి కేవలం 7 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం నామమాత్రం మాత్రమే. పెంచిన అధిక ధరల వలన పెరిగిన కరువు భత్యం ఇతర అలవెన్స వలన కనీసం 10 లక్షలకు పెంచాలనె డిమాండ్ పట్టించుకోకపోవడం ఉద్యోగులను నిరాశపరిచింది తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని ఏమాత్రం ఈ బడ్జెట్లో సరైన ప్రాతినిధ్యం దక్కలేదు రాష్ట్ర ప్రభుత్వం చేసిన డిమాండ్లను ఒక్కటి కూడా బడ్జెట్లో పొందుపరచకపోవడం తెలంగాణ పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నదని తెలంగాణ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్ అన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి చర్యలు

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



**హైదరాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ భవన్ లో ఐకెపి విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ సంఘం పదవ వార్షికోత్సవ సభలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను రూపొందిం చనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పొదుపు సంఘాలతో ప్రజలను అనుసంధానం చేయడం ద్వారా వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో విద్య, వైద్యం రంగాలపై ప్రత్యేక దృష్టిని సారిచేందుకు ప్రభుత్వం ప్రణాళికను రచిస్తోందని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యుత్ నీటిపారుదల రంగం లో గణనీయమైన ప్రగతిని సాధించిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు రాంబాబు యాదవ్, రూప్ సింగ్, నారాయణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అవినీతే అతిపెద్ద సవాల్!

ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికి అవినీతే అతి పెద్ద శత్రువు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు వేదికగా చేసిన ప్రకటనపై ఇప్పుడు రాజకీయ నేతలు ఆలోచన చేయాలి. ప్రజలు కూడా అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలి. ఇది ఓ మహోద్యమంగా ముందుకు సాగాలి. దీని మూలాలను గమనించి పోరాటానికి సన్నద్ధం కావాలి. మర్రి ఊడల్లాగా పాతుకు పోయిన అవినీతిని కూకటివేళ్లతో పెకిలించకపోతే దేశం పురోగతి సాధించ లేదు. అవినీతి ఇప్పుడు రకరకాలుగా విస్తరించింది. రాజకీయ నేతల నుంచి ప్రజల వరకు అవినీతి జాడ్యం పట్టుకుంది. ఏదో ఒక రూపంలో అవినీతి లేకుండా ఎవరు కూడా ముందుకు సాగడం లేదు. ప్రధానంగా రాజకీయ అవినీతిని ముందుగా పారద్రోలాలి. అవినీతిని రాజకీయ నేతలు సంస్థాగతం చేశారు. ప్రజలకు ప్రభుత్వ ధనాన్ని పంచడం ద్వారా ఓట్లు పొందేందుకు అవినీతికి తెరలేపారు. ప్రభుత్వ పథకాల్లో ఓట్లను రాబట్టే విస్తృతమైన స్వార్థాన్ని జోడించారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో ఉదార పథకాలను రూపొందిస్తూ.. పందేరం చేస్తున్నారు. ఓ రకంగా రాజకీయ నాయకుల అవినీతికి ప్రజలు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. సర్పంచ మొదలు ఎమ్మెల్యేలు, ఎంపిలుగా ఎన్నికైతే డబ్బు సంపా దించుకోవచ్చన్న వ్యాపార ధోరణి ఏర్పడింది. ఇప్పుడు అదే జరుగుతోంది. ఇకపోతే అనేకానేక కాంట్రాక్టులను చేపడుతున్న పాలకులు అందులో డబ్బులను గుంజే ప్రయత్నాలతో లబ్ది పొందుతున్నారు. ఇలాంటి అవినీతి కార్యక్రమాలు రాజకీయాల్లో ప్రాధాన్యం పొందాయి. ఇలా రాజకీయాల్లో ఏ పనిచేసినా దాని ధరలను పెంచి.. కంట్రాక్టర్ల ప్రజలకు పంచి ఓట్లు పొందుతున్నారు. ఇలా నైట్రోజన్ సర్కిల్‌లాగా అవినీతి చక్రంలా తిరుగుతోంది. రాజకీయ అవినీతిని అరికట్టనంత వరకు దేశంలో స్వచ్ఛమైన పాలన సాగదు. ఇక ఉద్యోగం పొందిన ఉద్యోగస్తులు తాము ప్రజలు కట్టిన పన్నుల డబ్బుతో జీతాలు పొందుతున్నామన్న స్పృహతో ఉండటం లేదు. ఏ పనికైనా లంచం లేనిదే పనిచేయడం లేదు. ఇది చట్ట వ్యతిరేకమని తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇలా అవినీతి కిందినుంచి పై వరకు వేళ్లూనుకు పోయింది. ఏ పనిచేసినా డబ్బులు చెల్లించనిదే పనులు కావడం లేదు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా సెంట్రల్ హాలులో ఉభయసభల సభ్యుల నుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో అవినీతిపై ప్రధానంగా మాట్లాడారు. నిజంగా రాజకీయ అవినీతిపై మాట్లాడివుంటే బాగుండేది. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ద్రౌపది ముర్ము లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశంలో ప్రసంగించడం ఇదే మొదటిసారి. దేశం ఆత్మ నిర్భర్ భారత్‌గా ఆవిర్భ విస్తోందని చెప్పిన ఆమె ఆ ప్రస్తానానికి అవినీతే ఆటంకంగా మారిందని అన్నారు. అవినీతిపై తన ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని అన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడి, పరారయ్యే నేరగాళ్ళ ఆస్తులను జప్తు చేసేందుకు ప్యూజిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ యాక్ట్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అవినీతి రహిత దేశంగా



మారే దిశగా భారత్ పయనిస్తోందన్నారు. నిజానికి అలా జరగడం లేదు. బ్యాంకులను ముంచిన దొంగలు విదేశాల్లో దర్జాగా తిరుగుతున్నారు. లంచాలు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలను పొందిన వారెందరో ఇప్పుడు ఎగవేత జాబితాలో ఉన్నారు. అందులో రాజకీయ నేతలు అనేకులు ఉన్నారు. వారిలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు కూడా ఉన్నారు. ఇలాంటి వారి జాబితాను ప్రజల ముందు పెట్టాలి. వీరి ఎగవేతలను గుర్తించి ముక్కుపిండి వసూలు చేయాలి. 2047 నాటికి మన దేశాన్ని పూర్వ వైభవం, ఆధునిక కాలపు సువర్ణాధ్యాయాల అనుసంధానంతో నిర్మించాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తున్న తీరు అద్భుతమని తెలిపారు. గతంలో మనం ప్రపంచంపై ఆధారపడేవారమని, ఇప్పుడు ప్రపంచమే మనపై ఆధారపడుతోందని చెప్పారు. ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నా మని చెప్పారు. పేదరికంలేని దేశాన్ని నిర్మించాలన్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా సంపన్నులు కావాలన్నారు. సమాజానికి, దేశానికి దిశా నిర్దేశర చేయడానికి యువత, నారీశక్తి ముందు వరుసలో ఉండాలని తెలిపారు పన్ను చెల్లింపుదారులు తాము చెల్లించిన పన్ను రిఫండ్ కోసం గతంలో సుదీర్ఘ సమయం ఎదురు చూడవలసి వచ్చేదని తెలిపారు. నేడు ఐటిఆర్ ను దాఖలు చేసిన కొద్ది రోజుల్లోనే రిఫండ్ పొందగలుగుతున్నారన్నారు. నిజానికి ఇవన్నీ బాగానే ఉన్నా అవినీతిపై పోరాటంలో మాత్రం ప్రభుత్వం అబద్దాలు చెబుతోంది. రాజకీయ అవినీతికి చెక్ పడితేనే ఉద్యోగ అవినీతి, తద్వారా ఇతర అవినీతిని తుద ముట్టించగలం. సంస్థాగతంగా మారిన అవినీతిని నిర్మూలించ గలిగితేనే దేశం పురోగమించగలదు. ఏ పని చేసినా లంచం లేనిదే పనులు జరగడం లేదు. జిఎస్‌టి ద్వారా పన్ను చెల్లింపులు పెరిగాయి. నిజానికి ఈ జిఎస్టీ పెంపును తగ్గించాలి. ఆత్మనిర్భర్‌తో ఆధునిక భారత నిర్మాణం జరుగుతోందని చెప్పు కోవాలంటే ముందుగా అవినీతిపై పోరాటం రావాలి. దీనిపై కార్యాచరణ ప్రకటిం చాలి. అప్పుడే పేదలు లేని భారత్ కావాలన్న లక్ష్యం సాధించగలం. అవినతికి అడ్డుకట్ట వేయపోతే మనం ఎన్ని లక్ష్యాలు విధించుకున్నా ముందుకు సాగలేం.అవినీతి లేని దేశం వైపు భారత్ అడుగులు వేయలేదు. దేశాభివృద్ధిలో రానున్న పాతికేళ్లు అత్యంత కీలకమని చెప్పుకుంటున్న ,,మోడీ ప్రభుత్వం 75ఏండ్ల స్వాతంత్య్ర ఉత్సవాలు ఎంత ఘనంఆ జరుపుకున్నా..అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోలేక పోతే లక్ష్యాలను సాధించలేం. నిజానికి ప్రజలు కడుతున్న పన్నులు సక్రమంగా వినియోగం కావాలి. దేశానికి అతిపెద్ద ముప్పుగా మారిన అవినీతిని అంతమొందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని పెంచాలి. బలమైన దేశాన్ని నిర్మించాలన్న సంకల్పాన్ని స్వాగతించాల్సిందే. అయితే ప్రభుత్వమే చెబుతున్న అవినీతి నిర్మూలనకు ప్రధాన ఎజెండాగా ముందుకు సాగాలి.

అవినీతిని ముఖ్యంగా రాజకీయ అవినీతిని అరికట్టగలిగితే...పాలనలో పారదర్శకత తీసుకుని వస్తే పేద, మధ్యతరగతి, యువత, మహిళలు సహా అన్ని వర్గాల పౌరులు అభివృద్ధి చెందగలరు. సమాజంలో పేద, పెద్ద అన్న తరగతి తేడాలు తొలగి పోగలవు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాజకీయ అవినీతిని చెండాడడంలో ప్రజలు కూడా పోరాడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## అల్లుడెప్పుడు పల్కు..

'పిల్లలూ! నిన్నటి పద్యాలు చూడకుండా చెబుతారా! చక్కగా కంఠస్థం చేసుకుని రమ్మన్నా కదా!' గుర్తు చేస్తూ, పిల్లల హోం వర్క్ నోట్స్ దిద్ద సాగింది జ్యోతి టీచర్.

ఈ లోపు ఇంకెవరికైనా రాకుంటే మరొక సారి చదువుకుని చెబుతారని, ఇలా కొంత సమయం ఇస్తూ ఉంటుంది.



పిల్లల్లో కొందరేమో ఉత్సాహంగా " 'ఓ నేర్చుకున్నాం టీచర్!' పద్యం వచ్చింది చెప్పమంటారా!" అంటుంటే మరి కొందరు 'మాకు కొంచెం కొంచెం తప్పులు పోతున్నయి టీచర్!' అన్నారు.

"ఫర్వాలేదు!చదవండి !వీళ్ళు చెప్పేలోపు" అంది. అలా ఒకరికొకరు అప్పజెప్పించుకుంటున్నారు

ముఖేష్ వంతు వచ్చింది. తనకు పూర్తిగా రాకపోయినా, ఆ వచ్చిన దాన్నే వెనుకది ముందుకు, ముందుది వెనుకు చెప్పిందాన్నే తిరగేసి, మరగేసి చెప్పాడు.

ముఖేష్ చెబుతుంటే డబ్బాలో రాళ్ళు వేసి గలగల్లాడిచ్చినట్లే ఉంటుంది.

"టీచర్ ! టీచర్!నేను సురేష్ కు చెప్పేశాను" బాగా చెప్పాననే గర్వంతో తలెగరేస్తూ, పైగా "మిగిలిన వాళ్ళను అడగనా టీచర్! "అన్నాడు.

ఇదంతా గమనిస్తూనే ఉంది. "ముఖేష్ ఎప్పుడూ అంతే. పది మాటలకు నాలుగు చెప్పి", అంతా చెప్పినట్లు తోటి పిల్లలను దబాయిస్తుంటాడు.

అలాంటి అలవాటు ఎలాగైనా మాన్పించాలని, ముఖేష్ ను తనే అడుగుతుంది.కానీ ఎప్పటికప్పుడు వేరే పిల్లలకు చెప్పి," మొత్తం చెప్పాను టీచర్! కావాలంటే అడగండి" అంటూ తనని అడగనీయకుండా, తప్పించుకునే ప్రయత్నం చేస్తుంటాడు.

ఇలా చేయకూడదని అర్థమయ్యేలా అనేక ఉదాహరణలు చెబుతూనే ఉంటుంది. ఈ సారి పద్యాన్ని ఉదాహరణలుగా చెప్పాలి అనుకుంటూ,

" పిల్లలూ మీకు ఓ మంచి పద్యం చెబుతాను వింటారా!" అనగానే,

"ఓ వింటాం! టీచర్! చెప్పండి" ముక్త కంఠంతో అన్నారు.

"అల్పుడెప్పుడు పల్కు ఆడంబరము గాను/

సజ్జనుండు పల్కు చల్లగాను' పద్యాన్ని రాగ భావ యుక్తంగా పాడి వినిపించింది.

"పిల్లలూ ! ఈ పద్యం బాగుంది కదా! మరి ఇందులో భావం, మీకేమైనా అర్థమైందా?

ముఖేష్ నీకు? అంది.

"అర్థం కాలేదు టీచర్! చెప్పండి" అన్నారు.

" కొందరు ఏమీ తెలియకున్నా, ఏమీ రాకున్నా అన్నీ వచ్చని, అన్నీ తెలుసని గొప్పలు పోతుంటారు. ఇతరుల కంటే తామే ఎక్కువని గర్వంగా భావిస్తుంటారు. అలాంటి వారిని వేమన కంచుతో పోల్చాడు. కంచు ఠంగ్ ఠంగ్ మని ధ్వని పెద్దగా చేస్తుంది కదా! కానీ దాని విలువ చాలా తక్కువ.

మరి నిండు కుండలా తొణక్కుండా నిదానంగా చక్కగా మాట్లాడే వారిని సజ్జనులు అంటే, మంచి వారు అంటారు. అలాంటి వారిని బంగారంతో పోల్చాడు వేమన. బంగారం ఎంత విలువైనదో తెలుసుకదా.. అయినా చప్పుడు చేస్తుందా?"

"అందుకే మనమంతా బంగారం లెక్క ఉండాలి తెలిసిందా" అని వివరించింది. అది విన్న తర్వాత ముఖేష్ లేచి "టీచర్! ఈ పద్యం నా కోసమే రాసినట్టుంది. ఇంకెప్పుడూ అలా చేయను టీచర్. నేను కూడా బంగారం లెక్క ఉంటాను." అన్నాడు.

ఆ మాటలకు సంతోషించి, దగ్గరకు తీసుకొంది టీచర్.

"నీతి పద్యాల గొప్ప తనం ఇదేరా నాన్నా! మనలో నైతిక విలువలు పెంపొందించి మంచి మార్గం లో నడిపిస్తాయి. తెలియని మంచి విషయాలు తెలిసేలా చేస్తాయి. అర్థమైంది కదా! ఇక చక్కగా చదువుకో మని దీవించింది.

– పురిమళ్ల సునంద,
ఖమ్మం, 9441815722

# గవర్నర్‌తో సయోధ్య ఎంతకాలం సాగేనో..?

రాజ్‌భవన్, ప్రగతిభవన్ మధ్య తాత్కాలిక సయోధ్య కుదరినా ఇది ఎంతకాలం అన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజ్‌భవన్, సీఎంఒ మధ్య కుదిరిన సంధి ఎంతకాలం కొనసాగుతుందనే చర్చ ఇప్పుడు ప్రజల్లో జరుగుతోంది. ప్రతిసారి గణతంత్ర ఉత్సవాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, దానికి సీఎం, మంత్రులు రావడం లేదని రాజ్‌భవన్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. మొన్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం,



మంత్రులెవరూ అటువైపు కన్నెత్తి చూడలేదు. ఎట్‌హోమ్ కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. గవర్నర్ విషయంలో అనుసరించాల్సిన ప్రొటోకాల్‌ను ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఆమె భద్రాచలం, యాదాద్రి, మేడారం తదితర ప్రాంతాలకు వెళ్లినా పట్టించు కోలేదు. ప్రోటకాల్ ప్రకారం రోణ కల్పించలేదు. ఇది ఓ రకంగా గవర్నర్‌ను ధీకొనే క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం కావాలని చేసిందే తప్ప మరోటి కాదు. వరదల సమయంలో కొత్తగూడెంకు, మరో సందర్భంలో

నాగర్‌కర్నూల్ చెంచుగూడేలలో గవర్నర్ పర్యటనలకు వెళ్లినప్పుడు ప్రభుత్వం ప్రొటోకాల్ పాటించలేదన్న ఆరోపణలున్నాయి. యాదాద్రి ఆలయ సందర్శనకు వెళ్లినప్పుడు కూడా అధికారులు ఆమెకు స్వాగతం చెప్పలేదు. భవిష్యత్తులో ఇలాంటి ప్రొటోకాల్ పొరపాట్లు లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందా అన్నది తేలాల్సి ఉంది. ఇకపోతే తాజాగగా సంక్షభ నివారణ కోసమే కెసిఆర్ ప్రభుత్వం రాజీకి వచ్చిందని చెప్పాలి. మరీ తెగేదాకా లాగరాదన్న ధోరణిలో పయనించారు. అందుకే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రెండోసారి ప్రసంగించబోతున్నారు. 2019 సెప్టెంబర్‌లో ఆమె గవర్నర్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటికీ... గతంలో ఒక్కసారి మాత్రమే ప్రసంగించే అవకాశం వచ్చింది. 2020లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా ఆమె ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. 2021లో మాత్రం కరోనా కారణంగా ప్రభుత్వం బడ్జెట్‌ను వర్చువల్‌గా ప్రవేశపెట్టింది. దీంతో అప్పుడు ప్రసంగాలు, సమావేశాలు పెద్దగా లేవు. 2022 మార్చి 7న బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం... గవర్నర్ ప్రసంగం లేకుండా చేసింది. అప్పుడు ఇది పెద్ద చర్చకు దారి తీసింది. గత సమావేశాలకు కొనసాగింపుగానే బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నా మంటూ అప్పట్లో ప్రభుత్వ వర్గాలు వివరణ ఇచ్చాయి. ఇప్పుడూ అదే పంథాను ఎంచుకున్నా..బెడిసి కొట్టడంతో దారికొచ్చింది. ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభమయ్యే సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం లేకుండా చేసింది. కానీ... హైకోర్టు రాజీ పడాలని చెప్పడంతో ప్రసంగం ఉండేలా చూస్తామని ప్రభుత్వం చెప్పింది. దీంతో రెండోసారి 3న ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించబోతున్నారు. గవర్నర్ ఉభయ సభల్లో ప్రసంగించడం కూడా కేవలం యాంత్రికమే అని చెప్పాలి. ప్రభుత్వం ఇచ్చే కాపీనే ఆమె చదువుతారు. ఇదంతా ప్రభుత్వ ఫోకస్ ఆధారంగా ఉంటుంది. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకుంటున్న సిఎం కెసిఆర్ బిఆర్‌ఎస్‌తో కేంద్రానికి ఛాలెంజ్ విసురుతున్నారు. ఇదే క్రమంలో గవర్నర్‌తో ఉన్న స్వల్ప విభేదాల కారణంగా రాజ్యాంగ వ్యతిరేక పనులకు పూనుకున్నారు. రాజ్యాంగ విధులపై ప్రభావం చూపేలా చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. గవర్నర్ వ్యవస్థను వ్యతిరేకించే క్రమంలో గవర్నర్ లేదా రాజ్యాంగ వ్యవస్థపై దాడి చేయడం ద్వారా విమర్శలకు గురయ్యారు. తమిళసైతో విభేదాలు ఉండొచ్చు..ఆమె విధానాలు నచ్చక పోవచ్చు. కానీ రాజ్యాంగపరంగా గవర్నర్ ప్రసంగం, గణతంత్ర దినోత్సవాల విషయంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు బెడిసి కొట్టాయి. గణతంత్ర దినోత్సవాలను జరపకపోవడం, గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్ సమావేశాలను కొనసాగించాలనుకోవడం ద్వారా రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడ్డారన్న విమర్శలను మూటగట్టుకున్నారు. గవర్నర్‌కు ప్రోటకాల్ మర్యాదుల లేకుండా చేసినంత మాత్రాన కెసిఆర్ సాధించిందేమీ లేదు. ఈ క్రమంలో తాజాగా గవర్నర్ బడ్జెట్ ప్రసంగం తరవాత ఎలాంటి వ్యూహం అనుసరిస్తారన్నదే ముఖ్యం. ఇదే వైఖరి కొనసాగుతుందా లేకుంటే రాజీతో ముందుకు సాగుతారా అన్నది చూడాలి. రాజ్‌భవన్, ముఖ్యమంత్రి కార్యాలయం మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ పరంగా అవి పరిధిని దాటరాదు. గవర్నర్ రాజ్యాంగబద్ధ పదవి కావడంతో దానికి ప్రభుత్వం ఇవ్వాల్సిన గౌరవ మర్యాదలు ఇవ్వాల్సిందే. గవర్నర్ విషయంలో విధిగా ప్రొటోకాల్ పాటించాల్సిందే.

# గిరిజన జాతరకు తరగని ఆదరణ

## ఫిబ్రవరి 1నుండి 4రోజుల పాటు సమ్మ క్క, సారలమ్మల మినీ జాతర

దేశ మాతృ గౌరవాన్ని కాపాడే సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మ క్క, సారలమ్మలను దైవాంశ సంభూ తులుగా ఎంచి, ఉత్తర తెలంగాణ జానపదులు తమ ఆరాధ్య దైవాలు గా కొలవడం సదాచారంగా మారిం ది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనే తరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగుతున్నది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క– సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవంగా జరుగుతుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం



మేడారం సమ్మక్క – సారలమ్మల సంబంధిత జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతర ల కార్యక్రమాలు ప్రతిఏటా జరుగుతాయి. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదాయ భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ.

లక్షలాది మందిని ఆకర్షించే మేడారంలో గురువులు లేదా స్వామీజీల లాంటి వారు, మహిమా న్వితులుగా భావించబడే వారు ఎవరూ ఉండరు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కేవలం ఒకనాడు నిరక్షరాస్యులుగా, నేడు ప్రాపంచిక విషయాల పై అవగాహన ఉన్నట్లు కనిపించే గిరిజన పూజారు లు మాత్రమే ఉంటారు. పరాధీనులు కావడానికి అంగీకరించక, తల ఒగ్గక, లక్ష్యం కోసం ఆత్మార్పణం గావించిన సమ్మక్క, సారలమ్మలను దైవాలకు ప్రతిరూపాలుగా భావించే గిరిజనులు, సంప్రదాయ అచారణాసక్తులు వన దేవతల జాతరకు శతాబ్దాలుగా శ్రమ కోర్చి పిల్లా పాపలతో తరలి వెళ్ళడం వెనక కోట్లాది మంది భక్తుల మొక్కవోని విశ్వాసం ఉంది.


మొదటి సారి మేడారంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకునే వారు తప్పని సరిగా మరుసటి జాతరకు వస్తారని, దీనికి కారణం ఒక సారి దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలు తీరడం, అటుంచి మానసి క ప్రశాంతత, తమలో ఏదో తెలియ ని కొత్త చైతన్యం రావడమేనని అనుభవజ్ఞులైన భక్తుల భావన.

మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగి పోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా, జాతరకు ముందు నుండే ఏర్పాట్లలో నిమగ్నమై



ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం)తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతు బలులు, అమ్మవార్లకు మొక్కులు, కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశ విదేశీ సందర్శకు లను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫొటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది.

రుజువుకు అందనంత ప్రాచీన కాలం నుండి మేడారం జాతరకు ఎడ్ల బండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవా లనేది స్థానిక గిరిజనుల



సాంప్రదా య ఆచరణ. అయితే, 1996 నుండి జంపన్న వాగుపై భక్తుల స్నానాలకు అనువుగా స్నాన ఘట్టాలు వాగు పొడవునా నిర్మించడంతో జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం, కారణంగా ఎడ్ల బండ్ల సంఖ్య 90 శాతం తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వస్తున్నారు. మొట్ట మొదటి సారిగా 1998లో నాటి అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం మేడారంతో పాటు పరిసర గ్రామాలలో కూడా అంతర్గత బిటి, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్ట డంతో దుమ్ములేసే అవకాశం గణనీయంగా తగ్గింది. ఇటీవలి కాలంలో కోట్లాది నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పు డంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటున్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, మహరాష్ట్ర, ఒడిసాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. విస్తృతమైన సోషల్ మీడియా ద్వారా మేడారం జాతర ప్రపంచ వ్యాపితం అయింది. అలహా బాద్ కుంభమేళా తరహాలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ప్రపంచం లోనే జరిగే అతి పెద్ద గిరిజన జాతరగా విస్తృత ప్రచారం కల్పించడానికి ప్రభుత్వాధి కారులు కృషి చేస్తున్నారు. ఈ పండుగకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే ప్రయత్నాలను కేసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని గట్టుకుని చేస్తున్నది.

దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, దక్షిణ కుంభ మేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు (మండె మెలిగే పండగ) నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ఘనంగా జరుగనుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది న సమ్మక్క– సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవం గా జరుగుతుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారు.

నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది.

ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.

ఫిబ్రవరి 1న మండ మెలిగే పండుగ, 2వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 3వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క – సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు.దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# మరోమారు ఆధ్యాత్మిక పరిమళాలు

## ముచ్చింతల్‌లో పదిరోజుల పాటు ఉత్సవాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి1:** రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ వద్ద ఏర్పాటు చేసిన సమతామూర్తి విగ్రహ ఆవిష్కరణ గతేడాది వైభవంగా సాగింది. అదే స్ఫూర్తితో చినజీయర్ స్వామి ఇప్పుడు వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నారు. ఇది దేశానికి, ప్రంప చానికి, మనకూ గర్వకారణం. దాదాపు పదిరోజుల పాటు ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగనుంది. ఫిబ్రవరి 2 గగురువారం నుంచి ఉత్సవాలకు శ్రీకారం చుట్టబోతున్నారు. గత ఏడాది కాలంగా సమతామూర్తి ప్రాంతం ఇప్పుడు ప్రధాన పర్యాటక కేంద్రంగా మారింది. భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో రామనుజాచార్యుల వారిది ఖచ్చితంగా ప్రత్యేక స్థానమే. వెయ్యేళ్ల క్రితం అంటే... దళితులకు ఆలయ ప్రవేశం చేయించిన రామానుజాచార్యులు.. వాళ్లను అర్చకులుగానూ మార్చారు. వారితో కలసి సహపంక్తి భోజనం చేశారు. నారాణమంత్రాన్ని అందరికీ బహిరంగగంగా ఉపదేశించారు. ఆయన ఆనాడు వేళ్లూనుకున్న



వర్ణవ్యవస్థలో ఓ విప్లవం తీసుకుని వచ్చారు. పేదల ఇళ్లల్లో, దేవాలయాల్లో పూజారులుగా ఏర్పాటు చేసి గౌరవించారు. ప్రజల చేత గౌరవించేలా చేశారు. అంతే కాదు, దేవాలయ నిర్వహణ వ్యవస్థలనూ పూర్తిగా మార్చివేశారు. అన్ని వర్గాల వారికీ దేవుడి సేవలో సమ ప్రాధాన్యత ఇచ్చేలా చేశారు. తన జీవితాంతం, ఇదే విషయాన్ని బోధించారు. ఈయన నేతృత్వంలో ఏర్పాటైన... ఆళ్వారుల వ్యవస్థను సైతం... ఆ సిద్ధాంతాలకు అనుగుణంగానే నిర్వహించారు. అంతర్జాతీ యంగా.. వైష్ణవాన్ని ప్రచారం చేసేందుకు 12 మంది ఆల్వారులను నియమించగా... వారిలో ఒకరే బ్రాహ్మణుడు. మిగతా వారు.. అన్ని కులాలు వాళ్లూ ఉన్నారు. పైగా వీరిలో ఒకరు స్త్రీ కావడం విశేషం. వీరంతా పూజ్యనీయులన్న రామానుజులు... కుల, లింగ భేదాలకు అతీతంగా జీవించారు. సమాజంలో ఎన్నో సంస్కరణలు ఎన్నో చేశారు. వర్ణ వ్యవస్థలోని ఎలాంటి అసమానతలను సహించేవారు కాదు. ఆయన శిష్యులలో చాలామంది నిమ్న వర్గాల వారే... కావడం మనం చూడవచ్చు. దేవుడి రథయాత్ర సమయం లోనూ వాళ్లే ముందుగా రథాన్ని లాగేవారు. ఇప్పటికీ అదే సంప్రదాయం కొనసాగుతోంది.

# మద్యం ప్రియులకు బడ్జెట్ షాక్

## వందశాతం సెస్ విధింపుతో పెరగనున్న ధరలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 సంవత్సరానికి గానూ బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కొన్ని వర్గాలకు తీపి కబురు అందించగా.. మరికొన్ని వర్గాలకు చేదు వార్తను వినిపించింది. బడ్జెట్ మద్యం ప్రియులకు దిమ్మతిరిగే షాకిచ్చింది. మద్యం సుంకాన్ని పెంచనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆదా యాన్ని పెంచుకునేందుకు మద్య పానీయాలపై 100 శాతం సుంకం విధించాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. దీంతో అన్ని రకాల బ్రాండ్ల మద్యం ధరలు పెరుగ నున్నాయి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లయింది. కరోనా మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా లాక్డౌన్ సమయంలో మద్యం దుకాణాలు కూడా మూసివేశారు. అప్పట్లో చాలా మంది మద్యం లేక ఆత్మహత్య చేసుకున్నారనే వార్తలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత కరోనా తగ్గుముఖం పట్టడం.. మద్యం దుకాణాలు తెరుచుకోవడంతో మందుబాబులు సంబరాలు చేసుకున్న విషయం తెలిసింది. ఆ సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆదాయాన్ని పెంచుకునేందుకు మద్యంపై పన్నులు పెంచాయి. దీంతో మద్యం ప్రియులకు భారంగా మారినప్పటికీ.. విక్రయాలు మాత్రం ఎక్కడా కూడా తగ్గలేదు. రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయి. దీంతో రాష్ట్ర ఖజానాలలో ఆదాయ రేటు కూడా పెరిగింది. కేంద్ర బడ్జెట్లో అన్ని రకాల మద్య పానీయాలపై 100 శాతం సెస్ విధిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అయితే.. ఇది గత కొన్నేళు _గా జరగ లేదని, దీంతో మద్యం బ్రాండ్ల ధరలు భారీగా పెరిగే అవకాశముందని నిపుణులు పేర్కొటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కొనసాగుతోంది. దాని ప్రభావాలు భారతదేశంపై కూడా చూపుతు న్నాయి. ఈ పరిస్థితిలో, అన్ని రకాల మద్య పానీయాలపై కేంద్రం 100 శాతం సెస్‌ను పెంచడం ఆర్థిక నిపుణులు ప్రత్యేకించి ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. యాదృచ్ఛికంగా, ఈ సంవత్సరం బ్జడెట్ ధూమపానం చేసేవారితో పాటు సిగార్ ప్రియులకు బ్యాడ్ న్యూస్ అందించింది. సిగరెట్లపై కూడా 16 శాతం సుంకం పెంచారు. దీంతో సిగరెట్ల ధరలు కూడా పెరుగుతున్నాయి. అయితే మద్యం, సిగరెట్ల ధరలు పెరిగినప్పటికీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్మలా సీతారామన్ బడ్జెట్ చారిత్రాత్మకంగా, మధ్యతరగతి ప్రజలకు ఓదార్పునిస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.



# ఎన్నికల వేళ కర్నాటకకు పెద్దపీట

## అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5,300 కోట్ల కేటాయింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సాదాసీదాగా ఉందని వస్తున్న విమర్శల నేపథ్యంలో ఎన్నికలు జరుగనున్న కర్ణాటకకు మాత్రం పెద్దపీట వేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కర్ణాటకపై కరుణ చూపారు. నీటి పారుదల శాఖ ప్రాజెక్టుల కోసం రూ.5,300 కోట్ల కేంద్ర ప్రభుత్వ సాయం ప్రకటించారు. అప్పర్ భద్ర ప్రాజెక్టుకు ఈ కేంద్ర సాయం ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కరువుతో కొట్టుమిట్టాడుతున్న మధ్య కర్ణాటక ప్రాంతాలను ఆదుకునేందుకు అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5,300 కోట్ల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. తుంగ భద్ర నదిపై గల భద్ర రిజర్వాయర్ నుంచి ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ కింద 17.40 టీఎంసీల నీటిని తరలించేందుకు అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది కర్ణాటక సర్కార్. ఏప్రిల్-మే మధ్య కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం బస్వరాజ్ బొమ్మై సారధ్యంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ, మాజీ ప్రధాని హెచ్డీ దేవెగౌడ సారధ్యంలోని సెక్యులర్ జనతాదళ్ (జేడీఎస్) నుంచి అధికార బీజేపీ గట్టి పోటీని ఎదుర్కొంటున్నది. తమ సాగునీటి ప్రాజెక్టుకు కేంద్ర సాయం ప్రకటించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కర్ణాటక సీఎం బస్వరాజు బొమ్మై ధన్యవాదాలు తెలిపారు.



# బడ్జెట్‌లో ఐటి వెసలుబాటు

## మార్కెట్లలో సానుకూల స్పందన : దూసుకుపోయిన మార్కెట్లు

**ముంబై,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** దేశీయ మార్కెట్లలో బడ్జెట్ 2023-24 జోష్ నింపింది. వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిపెంపుతోపాటు ఎలాంటి నేషనల్ అల్యూమినియం వంటి షేర్లు లాభాల్లో దూసుకెళ్లాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ బడ్జెట్‌లో వేతన జీవులకు గొప్ప ఊరట కలిగిం చారు.



ప్రతికూల ప్రకటనలు లేకపోవడంతో సూచీలు రాకెట్లలా దూసుకెళ్లాయి. ట్యాక్స్ స్లాబుల సవరణ సానుకూలమైందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బుధవారం మధ్యాహ్నం 1 గంట సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకుపైగా లేదా 2 శాతం మేర వృద్ధి చెంది 60,750 పాయింట్ల ఎగువన ట్రేడ్ అవుతోంది.

మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ ఏకంగా 300 పాయింట్లు లేదా 1.70 శాతం ఎగబాకి 17,965 పాయింట్ల ఎగువన ట్రేడ్ అవుతోంది. ఎల్అంట్‌టీ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, ఎన్‌బీసీసీ, గెయిల్, ఎస్‌బీఐఎన్, పీఎఫ్‌సీ, పవర్‌గ్రిడ్, ఎన్ఎల్‌సీఐ ఇండియా, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆశ ఫలించింది. వ్యక్తిగత ఆదాయ పన్నుమినహాయింపు కనిష్ఠ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతూ కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆదాయం రూ.7లక్షలు దాటితే 5 స్లాబుల్లో పన్ను విధించనున్నారు.

రూ.7 - రూ.9 లక్షల వరకు 5 శాతం పన్ను, ఆదాయం రూ.30 లక్షలు దాటితే 30 శాతం పన్ను విధింపునకు బ్జడెట్‌లో ప్రతిపాదించారు. అయితే ఇది నూతన పన్ను విధానానికి మాత్రమే వర్తిస్తుంది. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు.

# పొగరాయుళ్లకు మరింత పొగ

## కస్టమ్స్ డ్యూటీ 16శాతంతో పెరగనున్న సిగరెట్ల ధరలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** పొగ రాయుళ్లకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరింత పొగగబెట్టారు. వారికి బ్యాడ్ న్యూస్



చెప్పారు. సిగరెట్లపై కస్టమ్స్ డ్యూటీ 16శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. కేంద్రం నిర్ణయంతో పొగరాయుళ్లు సిగరెట్ కోసం మరింత ఖర్చు చేయాల్సి రానుంది. సిగరెట్లపై కస్టమ్స్ డ్యూటీని గత మూడేళ్లుగా పెంచలేదు. తాజా పెంపుతో దేశవ్యాప్తంగా వివిధ బ్రాండ్లకు చెందిన సిగరెట్ రేట్లు పెరగనున్నాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపు నిర్ణయంతో సిగరెట్ తయారీ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. గాడ్ ఫ్రే ఫిలిప్స్ షేర్లు 4.29శాతం క్షీణించగా.. గోడలెన్ టొబాకో 3.81, ఎన్టీసీ ఇండస్ట్రీస్ 1.4, ఐటీసీ షేర్లు 0.78 శాతం మేర లాస్ అయ్యాయి.

# మహిళా సమ్మాన్ బచత్ పత్ర పొదుపు పథకం

## మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ బచత్ పత్ర పొదుపు పథకాన్ని ప్రకటించారు. ఇది వన్ టైమ్ చిన్న మొత్తాల పొదుపు పథకం. ఇది రెండేళ్ళ కాలానికి అంటే 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దీనిపై 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. అవసరమైనపుడు పాక్షికంగా సొమ్మును ఉపసంహరించుకునే వెసులుబాటు కల్పించారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. సీనియర్ సిటిజన్స్ పొదుపు పథకంలో పెట్టుబడి గరిష్ఠ పరిమితిని రెట్టింపు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.15 లక్షల వరకు గరిష్ఠంగా పొదుపు చేసుకునే అవకాశం ఉందని, దీనిని రూ.30 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి విశ్వ కర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజీ పథకాన్ని ప్రకటించారు. సంప్రదాయ వృత్తులు, చేతి వృత్తులవారికి సహాయపడటానికి ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. వీరు తమ ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచు కోవడానికి, మరింత విస్తరించడానికి, జనబాహుళ్యానికి తమ ఉత్పత్తులను మరింత చేరువ చేయడానికి ఈ పథకం దోహదపడుతుంది. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల రంగానికి అనుసంధానంగా ఈ పథకాన్ని ప్రతిపాదించినట్లు నిర్మల తెలిపారు.



# భారీగా పెరిగిన జీఎస్టీ వసూళ్లు

## జనవరిలో అత్యధికంగా రూ.1,55,922 కోట్ల రాబడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** జనవరి నెలలో అత్యధిక మొత్తంలో జీఎస్టీ వసూళ్లు వచ్చాయి. ఈ నెలలో రూ.1,55,922 కోట్ల జీఎస్టీ వసూలు చేశారు. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. జనవరి 31 సాయంత్రం 5 గంటల వరకు జనవరి నెల జీఎస్టీ వసూళ్లు రూ.1,55,922 కోట్లుగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది ఇప్పటివరకు రెండో అత్యధిక వసూళ్లుగా ఆర్థిక నిపుణులను పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.50 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది మూడోసారి. ఇందులో రూ.28,963 కోట్లు కేంద్రం జీఎస్టీ వసూళ్లు ఉన్నాయి. రాష్ట్రాల జీఎస్టీ వసూళ్లు రూ. 36,730 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ వసూళ్లు రూ.79,599 కోట్లు ఉన్నాయి. కాగా, రూ. 37,118 కోట్లు వస్తువుల దిగుమతి ద్వారా, రూ.10,630 కోట్లు సెస్‌గా వసూలు చేశారు. ఇంతకు ముందు 2022 ఏప్రిల్ నెలలో ఇంత కంటే ఎక్కువ జీఎస్టీ వసూలైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి నెల వరకు వచ్చిన ఆదాయాలు గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన జీఎస్టీ ఆదాయాల కంటే 24 శాతం ఎక్కువగా ఉన్నాయి. వస్తువుల దిగుమతుల ద్వారా ఈ కాలానికి వచ్చిన ఆదాయాలు 29 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. అలాగే, దేశీయ లావాదేవీల ఆదాయం గత సంవత్సరం ఇదే కాలానికి వచ్చిన ఆదాయాల కంటే 22 శాతం ఎక్కువగా ఉన్నాయి. 2022 డిసెంబర్ నెలలో





8.3 కోట్ల ఈ-వే బిల్లులు జనరేట్ అయ్యాయి. ఇది ఇప్పటివరకు అత్యధికం. నవంబర్ నెలలో రూపొందిన ఈ-వే బిల్లల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. నవంబర్ 2022లో 7.9 కోట్ల ఈ-వే బిల్లులు జనరేట్ అయ్యాయి. నెలాఖరు వరకు జీఎస్టీ రిటర్న్‌ల, ఇన్‌వాయిస్‌ల స్టేట్‌మెంట్ దాఖలు శాతం సంవత్సరం చివర్లో గణనీయంగా మెరుగుపడింది. 2022 అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో 2.42 కోట్ల జీఎస్టీ రిటర్న్‌లు దాఖలయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో కేవలం 2.19 కోట్లు వచ్చాయి.



# మిల్లెట్స్ ప్రోత్సాహానికి అన్నశ్రీ

## బడ్జెట్‌లో మిల్లెట్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రతిపాదన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు): మిల్లెట్స్ ఆరోగ్యానికి అందించే ప్రయోజనాలను ప్రస్తావిస్తూ ప్రజల్లో తృణ ధన్యాలకు ప్ర్రాదాన్యతను పెంచారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో మిల్లెట్స్ ఆరోగ్యానికి అందించే ప్రయోజనాలను ప్రస్తావిస్తూ ప్రజల్లో తృణధాన్యాలపై అవగాహన పెంచేందుకు మాత్రం చొరవ చూపారు. జొన్నలు, రాగులు, సజ్జలు, సామలు. అరికలు, కొర్రలు వంటి మిల్లెట్స్ దిగుబడిలో భారత్ ముందువరసలో ఉండగా మిల్లెట్స్‌లో భారత్ రెండవ అతిపెద్ద ఎగుమతిదారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. భారత్ మిల్లెట్స్‌లో గ్లోబల్ హబ్‌గా ఎదిగిందని, మిల్లెట్స్ ప్రోత్సాహానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ శ్రీ అన్న రీసెర్చ్ తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ఇక మిల్లెట్స్‌తో ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే మిల్లెట్స్‌ను నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే మధుమేహ నియంత్రణతో పాటు గ్లూటెన్‌తో వచ్చే అలర్జీలకు చెక్ పెట్టడం, ఆస్మా, వాపులను నివారించడం, జీర్ణశక్తి మెరుగుదల, రోగనిరోధక శక్తి పెరగడం, హృద్రోగ ముప్పు నుంచి బయటపడటం వంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



# వృత్తి కళాకారులకు ప్రోత్సాహం

## విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజీ పథకం ప్రకటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజీ పథకాన్ని ప్రకటించారు. సంప్రదాయ వృత్తులు, చేతి వృత్తులవారికి సహాయపడటానికి ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. వీరు తమ ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచుకోవడానికి, మరింత విస్తరించడానికి, జనబాహు ళ్యానికి తమ ఉత్పత్తులను మరింత చేరువ చేయడానికి ఈ పథకం దోహద పడుతుంది. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల రంగానికి అను సంధానంగా ఈ పథకాన్ని ప్రతిపాదించినట్లు నిర్మల తెలిపారు. కృత్రిమ మేధాశక్తిని దేశం కోసం ఉపయోగించుకోవడం కోసం 3 కృత్రిమ మేధాశక్తి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో రైల్వేలకు రూ.2.40 లక్షల కోట్ల మూల ధన వ్యయాన్ని ప్రకటించారు. ప్రజలకు అవకాశాలను కల్పించి, వృద్ధిని ప్రోత్సహించడంపై ఈ బ్జడెట్‌లో దృష్టిపెట్టినట్లు తెలిపారు. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, బలోపేతం, ఉద్యోగాల సృష్టిపై దృష్టిసారించినట్లు





# ప్రత్యేక చీరకట్టులో నిర్మలాసీతారామన్


## ఎరుపు రంగు టెంపుల్ చీరలో వచ్చిన ఆర్థికమంత్రి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ 2023-24 కేంద్ర బడ్జెట్‌ను బుధవారం పార్లమెంటుకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె అత్యంత ఆకర్షణీయమైన, సంప్రదాయ వస్త్రాలు ధరించి, పార్లమెంటుకు హాజరయ్యారు. ఆమెకు భారతీయ సంప్రదాయ వస్త్రాలంటే చాలా ఇష్టమనే సంగతి అందరికీ తెలుసు. ఆమె సంప్రదాయబద్ధమైన టెంపుల్ బోర్డర్ ఎరుపు రంగు చీరను ధరించి, పార్లమెంటుకు హాజరయ్యారు. టెంపుల్ చీరలను సాధారణంగా నూలు, పట్టు లేదా ఈ రెండిటి మిశ్రమంతో తయారు చేస్తారు. వీటిని ప్రత్యేక సందర్భాల కోసం తయారు చేయించుకుని ధరిస్తారు. నిర్మల ధరించిన చీరపై నల్లని రంగు బోర్డర్, ఇంట్రికేట్ గోడలెన్ వర్క్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదిలావుండగా, నిర్మల ప్రవేశపెడుతున్న ఐదో బడ్జెట్ ఇది. సాధారణ ప్రజానీకం ఆశలు, దేశ ఆర్థిక పరిస్థితుల మధ్య సమతుల్యతను పాటించడం ఆమెకు తీగపై నడవటం వంటిదేననడంలో సందేహం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ బడ్జెట్‌పై చర్చను ప్రారంభించింది. కేబినెట్ ఈ బడ్జెట్‌ను ఆమోదించిన తర్వాత బుధవారం ఉదయం 11 గంటలకు పార్లమెంటుకు సమర్పించారు.

# బడ్జెట్‌లో డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

## నేషనల్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటుకు అంగీకారం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజామంటలు):** నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో డిజిటల్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. చిన్నారులు, యుక్త వయస్సు వారి కోసం నేషనల్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. నాణ్యమైన పుస్తకాల లభ్యతను సులభతరం చేయడం కోసం దీనిని అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. భౌగోళిక, భాషాపరమైన, కళలపరంగా, అన్ని స్థాయిల్లో పుస్తకాలను ఇది అందుబాటులోకి ఉంచుతుంది. 'యువత కోసం పంచాయతీ, వార్డు స్థాయిల్లో ఫిజికల్ లైబ్రరీలు ఏర్పాటుకు రాష్ట్రాలకు ప్రోత్సాహం అందిస్తాం. నేషనల్ డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని పొందేందుకు కావాల్సిన మౌలిక వసతులకు తోడ్పాటు అందిస్తాం' అని వెల్లడించారు. రానున్న మూడు సంవత్సరాలకు 740 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు. అందుకోసం 38,800 మంది టీచర్లు, సహాయక సిబ్బందిని తీసుకుంటామన్నారు. ఈ పాఠశాలల కింద 3.5 లక్షల గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.



## మన ఊరు మన బడి కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** రాయికల్ మండల కుమ్మరిపెల్లి గ్రామంలో ఈరోజు మన ఊరు – మన బడి పాఠశాల మరియు సరస్వతి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్,అదనపు కలెక్టర్ మంద మకరందు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.











కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో రూ.18 లక్షల నిధులతో నిర్మించిన మౌళిక సదుపాయాలతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సంధర్బంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో సర్కారు బడులను సరికొత్త రూపులో తీర్చి దిద్దాలనే సంకల్పంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మన ఊరు – మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులతో పాటు విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే మన ఊరు – మన బడి కార్యక్రమ లక్ష్యం అన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతుల కల్పన చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 75 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్, సర్పంచ్ స్వప్న, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, ఎంపీటీసీ నాగరాజు, డిఈఓ జగన్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు కొల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఎస్ఎంసి చైర్మన్ రాజేందర్, మరియు మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహా నిర్మాణానికి భూమిపూజ

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయం వద్ద ఈ నెల 16వ తేదీన ఏర్పాటు చేయనున్న



సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం కొరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని స్వాములతోపాటు శంకుకు అభిషేకం చేసిన మండల కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. అబ్దుల్ రహమాన్. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి, సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్, గురు స్వామి కట్కూరి ఆంజనేయులు, పెద్ద నేని రాగన్న స్వాములు మరియు తాడేపు లింగన్న, దాసర్ధి పూర్ణచందర్, చుక్క సుధాకర్, ఆది రాయమల్లు, కొత్త పెల్లి గంగాధర్, సాంబ శివ నాగేశ్వర స్వామి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ యాస్మీన్ బాషా ఐఏఎస్‌ని స్వాగతించిన జగిత్యాల టిఎన్జీవోలు

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యాస్మీన్ బాషా ఐఏఎస్ ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు



పుష్పగుచ్చం అందించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను అని రంగాల్లో ముందు ఉంచడానికి జిల్లా ఉద్యోగులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, ఉపాధ్యక్షులు రవీందర్ మరియు నాయకులు రాజేందర్, రాజేశం, మధుకర్, గంగాధర్, ఆజాం ఖాన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## జగిత్యాల శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో ఫిబ్రవరి 01 నుంచి 5 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** పట్టణ నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 47వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ



ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాత, శ్రీ భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామంజనేయ స్వామి, దత్తాత్రేయుడు, గణపతి స్వామి, హనుమాన్ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే గురువారం 02 ఫిబ్రవరి 2023 నుంచి ఈ నెల 06వ తేదీ వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు గురువారం రోజున ఉదయం 8.05 ని'లకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుష్షష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి సామూహిక విష్ణు సహస్రనామం ధ్వజారోహణంతో పాటు శుక్రవారం ఉ.8:00ని. లకు గాయత్రీ మాతకు పంచామృత అభిషేకం, అగ్ని ప్రతిష్ఠ,గణపతి హోవనం, 6:15 ని.లకు పునర్వసు నక్షత్రమున శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సామూహిక లలిత సహస్రనామ పారాయణం, మాతలచే కుంకుమ పూజ, బలిహోరణ రాత్రి అన్నదానం మరుసటి రోజు మంగళవారం శనివారం ఉదయం 8:00గం"లకు స్థాపిత దేవతల హోవనం, మాన్యుసూక్తి హవానం,



సాయంత్రం 5 గం'లకు సామూహిక శివ సహస్రనామం, బలిహోరణ, డోలోత్సవం, వేద సదస్సు, రాత్రి అన్నదానం అలాగే ఆదివారం ఉదయం 9:00 గం. లకు రుద్రాభిషేకం, సా.5:00 గం.లకు సామూహిక శ్రీరామ రక్షా స్తోత్రం, రుద్ర హోవనం, పంచసూక్త హవనం, బలిహోరణ, వసంతోత్సవం, రాత్రి దీపాలంకరణ, అన్నదానం తదనంతరం సోమవారం హోవనం, బలిహోరణ, మధ్యాహ్నం 12 గం'లకు పూర్ణాహుతి, అన్నదానం, సాయంత్రం 5గం.లకు నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రోక్షణ రాత్రి 8 గం'లకు పల్లకిసేవా ఏకాంత సేవా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

## పిల్లల ఎదుగదలకు తల్లితండ్రుల బాధ్యత కీలకం

**చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** పిల్లల ఎదుగుదలకు మొదటి బాధ్యులు తల్లితండ్రులేనని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. బుధవారం ములుకనూరు ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బండి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దామోదర్ మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లి, రెండవ గురువు తండ్రి అటు తర్వాత విద్యా వ్యవస్థలో పనిచేసే ఉపాధ్యాయులేనని అన్నారు. ఐదేండ్ల లోపు పిల్లల మానసిక వికాసం ఎనభై ఐదు శాతం కుటుంబ వ్యవస్థపైనే ఆధారపడి ఉన్నదని, అయితే కాలానుగుణ మార్పులు, ప్రతికూల వాతావరణం కారణంగా అది సాధ్యపడడం లేదని అన్నారు, తల్లి తండ్రుల ప్రవర్తన ఎంత ఆదర్శంగా ఉంటుందో ఆ పిల్లలు అదే తరహాలో నడుచుకుంటారని అన్నారు. చిన్న చిన్న తప్పులకు వారిని దండించడమో, తిట్టడం లాంటి సంఘటనల ద్వారా పిల్లలు మానసిక సంఘర్షణకు గురవుతారని తద్వారా అదే కొనసాగింపుగా వారు ఎదగలేరని అన్నారు. ప్రతి తల్లి తండ్రి కుటుంబ వాతావరణం స్నేహపూరితంగా ఉండాలని అన్నారు. ప్రేమ అభిమానం ఆప్యాయత లోపించిన కుటుంబాల పుల్లలు భవిష్యత్ లో నేర స్వభావానికి గురయ్యే అవకాశాలు ఎక్కువని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర ప్రతి విద్యార్థికి భవిష్యత్ దిశా నిర్దేశం చేసే విధంగా ఉంటుందని, అందుకు ప్రతి తల్లి తండ్రులు కూడా సహకరిస్తే సాధ్యపడుతుందని అన్నారు, అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ, భవిష్యత్ లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమని ఆ దశలో ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ ఉంటుందని అయితే ఆ స్వేచ్ఛ ఇతరులకు ఆటంకంగా ఉండకూడదని, ఉన్నతమైన భావాలతో ఆశయాలతో ఎదగాలని ప్రయోజకులు కావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజ హితం కోరే వారుగా ఉండాలని, నేర్చుకోవాలనీ, తెలుసుకోవాలనే అనే తపన నిరంతరం కొనసాగాలని అప్పుడే విజయం వరిస్తుందని అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. పద్దెనిమిది సంవత్సరాలలోపు బాల బాలికలకు బాలల న్యాయ చట్టం (రక్షణ సంరక్షణ) 2015 ప్రకారం సేవలు అందిస్తున్నామని, రక్షణ సంరక్షణ




అవసరమైన పిల్లలను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి పునరావాస చర్యలు చేపడుతున్నామని, ఆపదలో ఉన్న బాల బాలికల తక్షణ పునరావాస చర్యల కోసం ఇరవై నాలుగు గంటలు పనిచేసే ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 1098 కు కాల్ చేయాలని సూచించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బండి కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రుల సహకారం, అధ్యాపకుల సహకారం ఉన్నంత విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తారని, అందరి సమన్వయంతో విద్యార్థుల భవిష్యత్ దిశా నిర్దేశం చేసుటకు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అప్పుడే జీవితం ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్య వివాహాలు చట్టాలు, ఆపదలో ఉన్న వారికి తక్షణ పునరావాస చర్యలు అవగాహనకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీమ్ నెంబర్ బి. రవి కృష్ణ, అధ్యాపకులు కవిత, తిరుపతి, శంకర్, గంగరాజు, సదానందం, విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు

## వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి సహిత రామనాథస్వామి దేవాలయ ప్రతిష్ఠాపన"

**జనగామ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ, మూలబావి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామనాథ సహిత శ్రీ సీతారాముల వారలు మరియు గణపతి, సుబ్రహ్మణ్య, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రధాన అర్చకులు జ్యోతిష్య శిరోమణి, మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండుగగా సాగింది, బుధవారం ఉదయం 9.26ని"లకు మీనలగ్న పుష్కరాంశ సుముహూర్తమున స్వామి వారల దివ్య యంత్ర స్థాపనలు, విగ్రహ స్థాపనలు జరిగినవి. బలిహరణ, పూర్ణాహుతి అనంతరం ప్రతిష్ఠిత విగ్రహాలకు పూర్ణ కుంభాభిషేకాలు, పంచామృత ఫలరసాధి అభిషేకాల అనంతరం విశేష అర్చనలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారల శాంతి కళ్యాణంతో ఉదయం కార్యక్రమాలు పూర్తి చేసుకుని సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ, పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలని విజయవంతంగా నిర్వహించిన ఋత్విక్కులు, వేదపండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో గజ్జెల నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం జక్కా ఉపేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కుర్రెముల రాంప్రసాద్, సత్యనారాయణ, హనుమా రెడ్డి, ఉమాకర్, దామోదర్, వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, యాదగిరి లతో పాటు చతుర్వేద ఘనాపాఠి తిప్పావఝుల శాయికృష్ణ శర్మ, ఆదిత్యశర్మ, హరి శర్మ, చల్లా విశ్వతేజ, కృష్ణకుమార్, శ్రీనివాస్, రాజేశ్వర్, రాజేంద్ర, రాంబాబు, శాయితేజ, సనత్, సంపత్ తదితర 25 మంది పండితులు పాల్గొన్నారు.



## బీడీ కార్మికుల చలో హైదరాబాద్‌ను సక్సెస్ చేయండి

**బి.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు సుధీర్**

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** బీడీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈ నెల 14 న తలపెట్టిన బీడికార్మికుల చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని బి.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు యం. సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ లో చలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీడీ కార్మికులకై నిర్లక్ష వైఖరి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు జీవనభృతి



ఇస్తామని ప్రకటించి ఇప్పటికి అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి బీడీ పరిశ్రమ దెబ్బతినేల జిఓలను జారిచేస్తోందన్నారు. కార్మికులు కష్టపడి బీడీలు చేస్తే వాటిపై కేంద్రం పన్నులు విధిస్తోందన్నారు. 95 శాతం మంది మహిళలు బీడీ పరిశ్రమలో పనిచేస్తుంటే 2021 లో కేంద్రం కోట్పా చట్టం తెచ్చి బీడీ పరిశ్రమను మరింత ఉబిలోకి దించిందన్నారు. కార్మికుల ప్రసూతి సాయాన్ని 30 వేలకు పెంచాలని, మరిన్ని సమస్యల పరిష్కారం కై చలో హైదరాబాద్ చేపట్టడం జరిగిందని మహిళలందరు భారీ సంఖ్యలో హాజరుకావాలని సుధీర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ బీడీ కార్మిక సంఘ్ కార్యాలయ కార్యదర్శి కట్ట విజయకుమార్, బిఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎదలాపురం సత్యనారాయణ బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, జిల్లా సహకార్యదర్శి గిన్నెల సురేష్ కుమార్, శ్రీనివాస యాదవ్, జిల్లా నాయకులు కొండబత్తిని గంగాధర్, ఎండి ఇర్ఫాన్ లు పాల్గొన్నారు.

## ఇన్నోవాలో భారీగా గంజాయి స్వాధీనం

**నల్లగొండ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** విజయవాడ నుండి హైదరాబాద్ వెళు న్న ఇన్నోవాను అనుమానంతో పంతంగి టోల్ ప్లాజా దగ్గర ఆపే ప్రయత్నం చేసిన పోలీసులు. భయపడి వెంటనే విజయవాడ వైపు తిప్పి పారిపోవడానికి ప్రయత్నం



చేసిన గంజాయి స్మగ్లర్స్. ఇన్నోవా వెహికల్ ని వెంబడించిన హైదరాబాద్ వెస్ట్ జోన్ ఎస్.ఓ.టి. పోలీసులు. తప్పించుకునే ప్రయత్నం లో చిట్యాల మండలం బొంగోని చెర్వు వద్ద ఇన్నోవా పల్టీ. ఇన్నోవాలో భారీగా గంజాయి స్వాధీనం 65 హైవే లో పోలీసులను తప్పించుకునే క్రమంలో వెలిమినేడు నుంచి బొంగోని చెర్వు రోడ్డు లో పల్టీ కొట్టిన ఇన్నోవా. ఇన్నోవాను వదిలి వెళ్ళిన గంజాయి స్మగ్లర్లు. కారులో భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు. పారిపోయిన నిందితుల కోసం స్పెషల్ టీం సెర్చింగ్ చేస్తున్నారు.

## కాసాని మాతృమూర్తి కన్నుమూత పరామర్శించిన పలువురు నేతలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాతృమూర్తి కౌసల్య అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో కాసాని ఇంటికి చేరుకొని కౌసల్య పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. కాసాని జ్ఞానేశ్వర్ కు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, తీన్మార్ మల్లన్న, వీకే మహేశ్, ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, నాయకులు అల్లం దుర్గం సురేశ్, అంబటి చెన్నయ్య, టి. సురేందర్, గంగాధర్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



## శారద కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 31వ కల్చరల్ ఫెస్టివల్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లి లోని శారధ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 18 వరకు కీస్ హైస్కూల్ లో 31 వ వార్షికోత్సవ కల్చరల్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెంట్ అంబుజా రామకృష్ణన్, సెక్రటరీ శారధ కృష్ణన్, ట్రెజరర్ ఎం. శాంభవి లు తెలిపారు. నిత్యం సాయంత్రం 5 నుంచి 6.30 వరకు కళాకారులతో గ్రాండ్ మ్యూజిక్ కన్సర్ట్స్ జరుగుతాయన్నారు. సాహితీ, కళా ప్రియులందరు ఆహ్వానితులని పేర్కొన్నారు.

## ప్రపంచంలో దొంగిలించలేని వస్తువు విద్య

### అభివృద్ధి చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిగురుమామిడి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 7 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. ఆత్మీయ స్వాగతం పలికిన విద్యార్థులు. ఈ






సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాల వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యం అని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడం జరిగింది. కిచెన్ షెడ్, టాయిలెట్లు, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, ఫర్నిచర్, డైనింగ్ హాల్ నిర్మాణం, భవనాలను మరమత్తు చేసి రంగులు వేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 1000 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత హాస్టల్ వసతి, ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. ఒక్కో విద్యార్థిపై 1,25,000 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. విద్యార్థులు చదువుకొని నియోజకవర్గానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకూరు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజీ రజిత కృష్ణమాచారి, స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీని రఘునాథ్ రెడ్డికి అందించిన రాజిరెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ (జర్నలిస్టు) లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి కి రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీ ని రెడ్డి బిజినెస్ గ్రూప్ నాయకులు సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి బుధవారం ఇందుర్తి లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్



కార్యాలయంలో డైరీ అందజేశారు అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ....మన రెడ్డి బిజినెస్ గ్రూప్ (ఆర్‌జిబి ) అనేది వ్యాపారులకు, నిరుద్యోగులకు సహకారం అందించే బిజినెస్ సర్వీస్ గ్రూప్. దీని ప్రధాన ఉద్దేశం మన రెడ్డి జాతిలో వ్యాపార, ఉద్యోగాలకు సంబంధించి ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడం. ఇతరులకు బిజినెస్ ఇచ్చేవాళ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేవాళ్లు ఈ గ్రూప్ నిర్వహణలో కీలకం. టీమ్ వర్క్ ద్వారా ఫీల్డ్ వర్క్ అభివృద్ధి చేసుకోవడం మనందరి లక్ష్యం. మనం వ్యాపారంలో ఎదుగుతూ, ఇతరులు ఎదగడానికి సహకరించడం మన బాధ్యత. ఈ గ్రూప్ నియమ నిబంధనల గురించి కొన్ని సూచనలు తెలియజేయాలనుకుంటున్నాను. మీరు వ్యక్తిగతంగా ఎవరితోనైనా వ్యాపార అవకాశాల గురించి చర్చించాలనుకుంటే పర్సనల్ గా వారికి ఫోన్ చేసి మాట్లాడండి. మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే చర్చించండి. గ్రూపులో ఇతర సభ్యులకు మీరు చేయగలిగిన సాయం చేయండి. అలాగే గ్రూపు సభ్యుల నుంచి మీరు పొందదగిన సాయం పొందండి మన రెడ్డి బిజినెస్ గ్రూప్ ఆఫీస్ నిర్వహణ కోసం ఎవరి నుంచి ఎలాంటి విరాళాలు కానీ, కమీషన్లు కానీ తీసుకోము. గ్రూపు నిర్వహణలో కీలక బాధ్యతలు నిర్వహించే వారు 7095622796 ఈ నెంబర్కు సెల్ ఫోన్ లో సంప్రదించాలని రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న పదో తరగతి ఉచిత మోడల్ ఎగ్జామ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** పదో తరగతి గణితం ఉచిత నమూనా పరీక్షను ఈ నెల 5 న పద్మారావు నగర్ లోని శ్రీ సాయి విజ్ఞాన భారతి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. నగరంలోని ఏ పాఠశాల విద్యార్థులైన ఈ పరీక్ష రాయవచ్చు అన్నారు. 3 గంటల ఈ పరీక్షలో స్టేట్ ఎస్ఎస్సి బోర్డు సూచించిన రీతిలోనే ఒకే ప్రశ్నపత్రం ఉంటుందని తెలిపారు. అధిక మార్కులతో తొలి మూడు స్థానాలలో నిలిచే విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రతి పాఠశాలకు అవార్డును సైతం అందజేయనున్నట్లు వివరించారు ఉత్తమ విద్యార్థులకు తమ కళాశాలలో ఉచితంగా అడ్మిషన్లు అందిస్తామన్నారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన నగరంలోని పలు పాఠశాలలోని విద్యార్థులు, విద్యాసంస్థల నిర్వాహకులు ఇంకా పూర్తి వివరాలకు 040-42620754, 040- 42621395 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పనే తమ ధ్యేయం

### మంత్రి తలసాని

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల సౌకర్యాలు, వసతులతో అభివృద్ధి చేయడమే మన బస్తి మన బడి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లో గల మైలార్ గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.18.92 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పికెట్ లో గల లక్ష్మి నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో 36.28 లక్షల వ్యయంతో, ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని రాజ్ భవన్ ప్రాథమిక పాఠశాల లో 17.38 లక్షల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయగా, నేడు మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు సాయన్న, దానం నాగేందర్, బెవరేజేస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, టీఎస్ఎమ్ఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, డీఈవోరోహిణి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాలలోని అన్ని తరగతి గదులు, టాయిలెట్స్ ను తిరిగి పరిశీలించారు. నూతన ఫర్నిచర్, పాఠశాల భవనానికి కలర్స్ వేసిన తర్వాత ఎలా ఉంది అని విద్యార్థులను అడగగా, చాలా బాగుంది అని విద్యార్థులు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు, వసతులు లేని కారణంగానే అనేకమంది విద్యార్థులను తమ తల్లిదండ్రులు వేలాది రూపాయల ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చాలి...విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే ముఖ్యమంత్రి ఆలోచన మేరకు మన బస్తీ మన బడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 26,065 పాఠశాలలు ఉండగా, మొదటి విడతలో 9,123 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను 7,289 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో 239 పాఠశాలలను ఎంపిక చేసి 44 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో ప్రహారీగోడ నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం, అభివృద్ధి పనులు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం, ఫర్నిచర్ కొనుగోలు తదితర 12 రకాల అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించలేదని అన్నారు. మన బస్తి మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలను తలపించే విధంగా విద్యార్థులకు ఎంతో నాణ్యమైన టేబుల్స్,



బెంచీలు, ఇతర ఫర్నిచర్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. భవనాలకు కలర్స్ వేయడం వలన ఎంతో ఆకర్షణీయంగా మారాయని చెప్పారు. అన్ని వసతులు, సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని పిలుపునిచ్చారు. ఉచితంగా విద్యాబోధన తో పాటు నాణ్యమైన బోజనాన్ని కూడా అందిస్తున్నట్లు వివరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలను ఎంతో సక్రమంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు హేమలత, విజయారెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రదానోపాధ్యాయులు ఉమాదేవి, రత్నమాల, మంజులత, డిప్యూటీ డీఈవో లు చిరంజీవి, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## రేగుల గ్రామంలో చరిత్ర పూర్వ యుగము నాటి డోల్మెన్ సమాధులు

### డిస్కవర్ మ్యాన్: రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ పిబ్రవరి 01 (ప్రజామంటలు):** చరిత్ర పూర్వ యుగం నాటి గ్రామ చరిత్ర ఆధారాలైన బృహత్ శిలాయుగపు మానవ అవాసాలు, వారి సమాధులు ఇప్పటికీ సజీవంగా కనిపిస్తున్న గ్రామమే రేగుల గ్రామమని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం జనగామ రత్నాకర్ రెడ్డి పలు విషయాలు వెల్లడించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో రేగుల గ్రామం ఉంది. గ్రామంలో రేగుల గుట్ట కేంద్రంగా సాధారణ యుగంకు ముందు మూడు వేల ఏళ్ల కిందటి నుండే ఆదిమానవులు ఆవాసాలు ఏర్పరచుకున్నారు. వారి చనిపోయినప్పుడు నిర్మించబడిన సమాధులను రాక్షస గూళ్లు అంటారు. రాక్షస గూళ్లలో డోల్మెన్ రకపు సమాధి ప్రత్యేకంగా ఉంటుంది. గుట్టను తొలిచి నాలుగు రాతి సలుపలను నిలబెట్టి పైన కప్పు బండ వేస్తారు. ఇందులో ఒక సలుపకు గుండ్రని రంధ్రము ఏర్పాటు చేస్తారు. సాధారణంగా ఒక ఫీట్ వెడల్పులో ఈ రంధ్రము ఉంటుంది. రేగుల గ్రామంలోని డోల్మెన్ సమాధికి రెండు ఫీట్ల పొడవు ఉండటం విశేషం. ఈ రంధ్రము గుండా మనుషులు సైతం ప్రవేశించవచ్చు.అరుదైన ఈ సమాధిని వ్యవసాయ సాగులో బాగంగా తొలగించారు. రంధ్రము ఉన్న ఈ సలుపను పల్లె ప్రకృతి వనంలో బద్రపరిస్తే భవిష్యత్ తరాల వారికి చరిత్రను చూసే అవకాశం ఉంటుంది.ఇతర రాక్షస గూళ్ల సమాధులకు వృత్తాకారంగా ఉండే రాళ్ళని సైతం తొలగించారు. బృహత్ శిలాయుగపు సమాధులు ఇప్పటికీ కనిపిస్తాయి. గుట్టకు అనుకుని గిద్దెకుంట ఉంది. ఇక్కడే కొన్ని ఎకరాల విస్తీర్ణంలో పాటిగడ్డ ఉంది. పాటి మీద ఆనాటి మానవులు ఉపయోగించుకున్న రాతి పనిముట్లు, కుండ పెంకులు విస్తారంగా లభిస్తున్నాయి. ఎరుపు, నలుపు, బూడిద రంగు, ఎరుపు మరియు నలుపు రంగు ఉన్న కుండ పెంకులు, గురుగులు అనేకం లభిస్తున్నాయి. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం ,స్మశాన వాటిక సమీపంలో కాకతీయులనాటి గొప్ప శిల్పకళతో ఉన్న ఒక శివాలయం పూర్తిగా నేలమట్టమై ఉంది. సౌష్ఠవమైన శిల్ప కళతో ఉన్న కలశాలు చెక్కిన ద్వార బంధాలు, అష్టకోణం చెక్కిన ఆలయ పైకప్పుకు చెందినవి , లలాట బింబంగా



ఉన్న గజలక్ష్మి శిల్పం, భూమిలో కూరుకుపోయి, తల భాగం మాత్రమే కనిపిస్తున్న వీరుని శిల్పం, ఆలయ ప్రవేశ మార్గంలో వృత్తంగ తిరిగే శిల్పం ఉండే రెయిలింగ్ వంటివి కనిపిస్తున్నాయి. దట్టమైన ముళ్ళ పొదలతో ఉండటం వల్ల అనేక శిల్పాలు, శిల్ప స్థంభాలు కనిపించకుండా ఉన్నాయి. పురావస్తు శాఖ అధికారులు రేగుల గ్రామంలో త్రవ్వకాలు జరిపితే విలువైన సమాచారం తెలుస్తుందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## సైబర్ నేరాల పట్ల యువత విద్యార్థులు, అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ దాస సుధాకర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** మండలంలోని యువత, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని



కళాశాల అవరణలో కాలేజీ, పాఠశాల విద్యార్థుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్ఐ సుధాకర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సీసీ కెమెరాల వల్ల, సెల్ఫోన్ డాటా రికవరీ వల్ల, ఫ్రెండ్లీ పోలీస్ వల్ల, సెల్ ఫోన్ టవర్ లొకేషన్ ల వల్ల తెలంగాణా పోలీస్ పని విధానం లో మార్పు వల్ల ముఖ్యమైన నేరాలన్నీ తగ్గుముకం పట్టాయని కానీ సైబర్ నేరగాళ్లు ప్రజల యొక్క అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని రెచ్చిపోతున్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థి నుంచి వృద్ధుని వరకు అవగాహన లేకపోవడం వల్ల సైబర్ నేరాల బారిన పడుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే అవగాహన మరియు అప్రమత్తత చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత మొబైల్ ఫోన్ మరియు ఇంటర్నెట్ వాడకం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, అనవసరమైన అప్లికేషన్లని డౌన్లోడ్ చేయకూడదని, అపరిచిత ఫోన్ కాల్స్ కి సమాధానం ఇవ్వకూడదని, ఆన్లైన్ లోన్ యాప్స్ ని వాడకూడదని, అసభ్యంగా ఉన్న అప్లికేషన్స్ ని డిలీట్ చేయాలని ఆయన కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడమే కాకుండా, తెలియకుండా



సైబర్ నేరాల బారిన పడినవారు దరఖాస్తు ఇవ్వడానికి వెనకాడకూడదని పోలీస్ స్టేషన్ కి రావడం ఇబ్బందిగా ఉంటే ఆన్లైన్లో తమ యొక్క దరఖాస్తుని ఇవ్వాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ అయినా 1930 గాని ఎన్సిఆర్పి పోర్టల్ లో గాని డయల్ 100 ద్వారా గాని తమ యొక్క దరఖాస్తు ని నమోదు చేయాలని తెలిపారు. సైబర్ నేరం ద్వారా ఎవరైనా డబ్బు పోగొట్టుకున్నట్లయితే 24 గంటల లోపల ఎన్సిఆర్పి లేదా 1930 నెంబర్ కి కాల్ చేసి దరఖాస్తుని నమోదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో చిగురు మామిడి ఎస్సై దాసు సుధాకర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కానిస్టేబుల్ ఒదయ్యా, పాఠశాల ఉపధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై ముత్తిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**జనగామ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కంటి వెలుగు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల




సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్ లు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కాంగ్రెస్ నేతలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొవాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మీరు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, బడికె కృష్ణస్వామి, కాముని శ్రీనివాస్, సలేంద్ర శ్రీనివాస్, బిర్రు నరసయ్య, మద్దెల ప్రసాద్, బాల్నే నరేష్, బత్తిని నిఖిల్, గుజ్జుల మధు, పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్ధులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం కొండల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పంపర మల్లేశం, వార్డు సభ్యులు సంకటి యాదగిరి, రేపాల కోటేశ్వరరావు, గొలుసుల దుర్గాచలం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబాల సంపత్, ఆత్మకూరు స్వామి, శాగ శివయ్య బక్కి లింగం, బస్వరాజు మల్లేష్, మేకల గిరి, తుప్పుడు హరీష్, జనగాం మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బుర్రి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.టి. లకు బహుళ పదోన్నతుల ఎంపిక అవకాశం కల్పించాలి

### ఎస్.టీ.యు. జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** ఎస్జిటి ఉపాధ్యాయులకు మల్టిపుల్ ప్రమోషన్స్ లో ఎంపిక అవకాశాన్ని కల్పించాలని ఎస్టియు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని




కోరారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రెండు సబ్జెక్టులలో బీఈడీ పూర్తి చేసుకున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ రెండు సబ్జెక్టులలో ప్రమోషన్ పొందడానికి అర్హుడుగా ఉంటాడు. అలాగే ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్కు కూడా అర్హుడుగా ఉంటాడు. కాగా ప్రభుత్వం కేవలం ఒక ప్రమోషన్ కు మాత్రమే ఆప్షన్ ఇచ్చేలా అండర్ టేకింగ్ ఇవ్వాలని ఆదేశించడం న్యాయం కాదన్నారు. మూడు పదోన్నతులలో ఆప్షన్ అవకాశం ఇస్తూ మాన్యువల్ గా పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసి తగు న్యాయం చేయాలని జడ్పీ చైర్ పర్సన్ కోరారు. అలాగే పండిత, పిఇటీ అప్ గ్రేడ్ సమస్య వెంటనే పరిష్కరించి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు.

## ఉద్యోగుల పక్షపాతిగా నిలిచిన సీఎం కెసిఆర్

### జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ఉపాధ్యాయుల బదిలీలు-2023 మరియు పదోన్నతులు చేపట్టుటకు షెడ్యులు జారీచేసిన సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో జగిత్యాల





జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడినది. ఇట్టి సమావేశములో సి.ఇ.ఓ. రామానుజాచార్యులు, డి.ఇ.ఓ. జగన్ మోహన్ రెడ్డి మరియు ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరైనారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయుల బదిలీలు-2023 కమీటి చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ%ాా%. ఉపాధ్యాయుల బదిలీలు-2023 మరియు పదోన్నతులను చేపట్టు క్రమములో ఉపాధ్యాయుల సీనియారిటీని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు అన్యాయము కలగకుండా పారదర్శకత పాటించాలని డి.ఇ.ఓ. శ్రీ జగన్ మోహన్ రెడ్డి ని కోరారు. ప్రత్యేక క్యాటగిరి మరియు స్పౌస్ కేసులలో నమోదు చేసిన దరఖాస్తు లను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాలని డి.ఇ.ఓ. జగన్ మోహన్ రెడ్డి కి సూచించడం జరిగినది.

# విద్యా రంగ సమస్యలపై ఉద్యమిస్తాం

**ఎస్.ఎఫ్.ఐ.**

**జనగామ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** విద్యారంగ సమస్యల పైన ఉద్యమిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తీ అన్నారు. ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సందీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు, తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పడినప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని మండిపడ్డారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభిచిన గురుకులాలలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న కానీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు, గురుకుల లలో చాలావరకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్తవ్యస్తకు గురవుతున్న కానీ గురుకులపై కనీస శ్రద్ధ ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో సకాలంలో విడుదల చేయలేని పరిస్థితి రాష్ట్రంలో కనబడుతుందని, విద్యార్థులు అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే ఈరోజు విద్యార్థులకే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి అధిక బడ్జెట్ కేటాయెంచి విద్యార్థులకు రావలసిన




పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, జిల్లా నాయకులు యాకన్న, తరుణ్, విష్ణు, మనోజ్ వరుణ్ తదితులున్నారు.

# కార్పోరేట్ పాఠశాల వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యం

**హుస్నాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో 10 లక్షలతో అభివృద్ధి చేసిన పాఠశాలను మరియు కూచనపల్లి గ్రామంలో 14 లక్షల రూపాయలతో మన ఊరు మన బడి కార్యక్రమంలో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాలను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాల వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యం అని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడం జరిగింది. కిచెన్ షెడ్, టాయిలెట్లు, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, ఫర్నిచర్, డైనింగ్ హాల్ నిర్మాణం, భవనాలను మరమత్తు చేసి రంగులు వేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 1000 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత హాస్టల్ వసతి, ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. ఒక్కో విద్యార్థిపై 1,25,000 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. వివరించారు. ఈ కార్యక్రమం లో జెడ్పి వైస్ ఛైర్మెన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, హుస్నాబాద్ ఎంపిపి గుగులోతు మానస, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కౌన్సిలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# అంజలి గ్రూఫ్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్‌గా కిషన్ రెడ్డి

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** నిరుపేదలు, అభాగ్యులు, విధి వంచితులకు పిలవగానే మేమున్నామంటూ అందరిని ఆపదలో ఆదుకుంటూ అందరి మన్ననలు పొందుతున్న అంజలి గ్రూప్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ గా ఎన్నం కిషన్ రెడ్డి నియామకం చేస్తూ ఫౌండర్ కామిశెట్టి రాజు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధి, సమాజ హితం కోసం ఆవిర్భవించిన అంజలి గ్రూప్ ఫౌండేషన్ నిర్వహించబోయే కార్యక్రమాలు మరింత వేగంగా గ్రామ, గ్రామాన విజయవంతం చేయడానికి సీనియర్ జర్నలిస్ట్, సమాజ శ్రేయస్సు కోరే సామాజికవేత్త, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి ని జిల్లా కో ఆర్డినేటర్ గా నియమించడం జరిగిందన్నారు. కావున జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో కమిటీల నిర్మాణం చేయవలసిందిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాపెల్లి కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పసుల రవి కుమార్ లు కోరారు. కిషన్ రెడ్డి నియామకం పట్ల తిరునగరి శ్రీనివాస్, ధ్యావర సంజీవ రాజు, గుర్రం చంద్ర శేఖర్, గోల్ల తిరుపతి, దశరథ రెడ్డి, మహేందర్, చింత సుధీర్, వంగల అమర్, కేశవ రెడ్డి, కటకం గణేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## కామెడీతో సక్సెస్ మంత్ర
# చూపిన బ్రహ్మానందం

**రంగమార్తాండలో మరింత జోష్‌గా హాస్యబ్రహ్మ**

హాస్య బ్రహ్మ బ్రహ్మానందం పేరు లేకుండా తెలుగు సినిమా గురించి మాట్లాడలేం. ఎన్నో వందల సినిమాలను తన కామెడీతో ముందుండి నడిపాడు. అగ్ర స్టార్‌లు సైతం బ్రహ్మానందం డేట్స్ కోసం ఎదురు చూసేవారు. అప్పట్లో ఆయన లేకుండా సినిమా చేయడం అసాధ్యం అనే దర్శకులు కూడా ఉన్నారు. ఇక బ్రహ్మీ కోసమే రచయితలు సెపరేట్‌గా సీన్స్ రాసేవారు. ఇప్పుడంటే సినిమాల వేగాన్ని తగ్గించాడు కానీ, అప్పట్లో ఆయన లేని సినిమా లేదు. అంతేనా.. వెయ్యికి పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తన పేరు లిఖించుకున్నాడు. ఇక ఇప్పటి తరానికి బ్రహ్మానందం మీమ్స్ దేవుడు, ట్రోల్స్ రారాజు. ఆయన లేకుండా ఒక్క మీమ్ కూడా ఉండదు. నిజానికి



ఆయన లేకపోతే టాలీవుడ్‌లో మీమ్సే లేవు. సినిమాలు తగ్గించినా.. ఆ లోటు మీమ్స్ తీరుస్తుంది. సోషల్ మీడియాలో బ్రహ్మానందంని చూడని రోజంటూ ఉండదు. ఏ జిఫ్్ ÷ల్ చూసినా కూడా బ్రహ్మానందం కనిపిస్తాడు. ఏ మీమ్ చూసినా, ఏ ట్రోల్ వీడియోలో చూసినా బ్రహ్మానందమే కనిపిస్తాడు. అలా బ్రహ్మానందాన్ని చూస్తేనే మహదానందంగా అనిపిస్తుంటుంది. అలా ఇప్పుడు బ్రహ్మానందం జిఫ్ గాడ్‌గా మారిపోయాడు. కాగా చాలా కాలం తర్వాత బ్రహ్మీ 'రంగమార్తాండ'తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. కృష్ణ వంశీ దర్శకత్వం వహించిన ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీనితో పాటుగా తరుణ్ భాస్కర్ తెరకెక్కిస్తున్న 'కీడా కోలా' మూవీలోనూ బ్రహ్మీ ఓ కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా తాజాగా ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. బ్రహ్మ బర్త్‌డే సందర్భంగా రిలీజైన పోస్టర్‌కు ప్రేక్షకుల నుండి అనూహ్య స్పందన వస్తుంది. ఈ సినిమాలో బ్రహ్మీ వరద రాజు పాత్రలో నటిస్తున్నాడు. పేరు వరద.. పోసేది పితుకంత అంటూ క్యాప్షన్‌ను కూడా జత చేశారు.. దీన్ని బట్టి చూస్తే బ్రహ్మానందంను తరుణ్ ఏ రేంజ్‌లో వాడుకున్నాడో అర్థమవుతుంది. ఇక పాత బ్రహ్మీని ఈ సినిమాలో చూస్తాము అంటూ తరుణ్ ఓ స్టేట్‌మెంట్‌ను కూడా ఇచ్చాడు.

# జగిత్యాల జిల్లాలో అంబులెన్స్‌లో తరలిస్తున్న గంజాయి

**70 కిలోలను పట్టుకున్న పోలీసులు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి అమ్మకానికి ఒడిగట్టిన నలుగురు వ్యక్తులను సారంగాపూర్ పోలీసులు పట్టుకుని జగిత్యాల జిల్లా పోలీసులు భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ విలేకరులకు వెల్లడించారు. ఎస్పీ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుండి జగిత్యాల మీదుగా నిర్మల్ కు ఎవరికి అనుమానం రాకుండా రాజస్థాన్ కు చెందిన అంబులెన్స్ లో తరలిస్తున్న గంజాయి సంచులను సారంగాపూర్ పోలీసులు పట్టుకున్నారు. సారంగాపూర్ ఎస్సై మనోహర్ రావు తన సిబ్బందితో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అటుగా వెళ్తున్న అంబులెన్సు వాహనాన్ని పోలీసులు ఆపగా అందులో నలుగురు వ్యక్తులు అనుమానస్పద రీతిలో ఉన్నారని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా నాలుగు బ్యాగులు కనిపించగా వారిని విచారించగా అందులో గంజాయి ఉన్నట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి సారంగాపూర్ తహసీల్దార్ సమక్షంలో నలుగురు వ్యక్తులు నేరాన్ని ఒప్పుకున్నారని ఎస్పీ వివరించారు. ఇందులో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గోపి, సందీప్ లు కాగా వారు జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి అమ్మకం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని మధ్య వర్థుల ద్వారా రాజస్థాన్ కు చెందిన రాకేష్ కుమార్, సునీల్ కుమార్ లను ఫోన్ ద్వారా పరిచయం చేసుకుని ఆన్లైన్ లో డబ్బులు తీసుకున్నారని తెలిపారు. గోపి, సందీప్ లిద్దరు 70 కిలోల గంజాయిని రాకేష్, సునీల్ లకు అప్పగించి రాజస్థాన్ కు వెళ్లాలని నిచ్చయించుకుని తెలంగాణ సరిహద్దు దాటే వరకు గోపి, సందీప్ లు వస్తామని




చెప్పి ఎవరికీ అనుమానం రాకుండా అంబులెన్సులో మహబూబాబాద్ నుండి బయలుదేరి జగిత్యాల-నిర్మల్ మీదుగా వెళ్లే క్రమంలో సారంగాపూర్ వద్ద పోలీసులు పట్టుకుని అంబులెన్సు, గంజాయి, 4సెల్ఫోన్లు, 30,600 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్పీ భాస్కర్ వివరించారు. విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పీ ప్రకాష్, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణ కుమార్, సారంగాపూర్ ఎస్సై మనోహర్ రావు లున్నారు.ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది వెంకటయ్య, రవీందర్ రెడ్డి, నరేష్, రవి లను ఎస్పీ అభినందించారు.

# వినూత్నంగా గూగులమ్మ తల్లి బోనాల పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** అరచేతిలో సెల్ ఫోన్ ద్వారా ప్రపంచాన్ని చూపిస్తున్న యూట్యూబ్ తల్లి గూగులమ్మకు అత్యంత గౌరవాణిస్తున్న ఇండస్టి తెలంగాణ ఫోక్ కళాకారులు బోనాల నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించారు. స్థానిక నాయి బ్రాహ్మణ గార్డెన్స్ లో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు జి. ఎల్. నాందేవ్ హాజరు కాగా జిల్లాలోని యూట్యూబ్ కళాకారులు సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాందేవ్ మాట్లాడుతూ.... కళా నైపుణ్యం ఉన్న ఎందరో కళాకారులకు యూట్యూబ్ తల్లీ గుగులమ్మ చేరదీసిందన్నారు. యూట్యూబ్ వేదికగా ఎందరో కళాకారులు ప్రపంచం ముంగిట గుర్తింపు పొందరన్నారు. ఇలాంటి యుట్యూబ్ తల్లి గుగులమ్మకు ఈ నెల 5న బోనాలు బద్దీ పోచమ్మకు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో చేపట్టే బోనాల కార్యక్రమంలో దాదాపు రెండు వేల మంది యుట్యూబ్ కళాకారులు పాల్గొంటున్నట్లు నాందేవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్ల తిరుపతి, బుర్ర నటరాజ్, శేఖర్, పప్పి,



జగిత్యాల జిల్లా ఐటిఎఫ్ కళాకారుల సంఘం అధ్యక్షులు అభి, జిల్లా బాధ్యులు రాజ్ నరేంద్ర, మహిపాల్, మల్లికు తేజ, కళాకారులు రాజేందర్, సుమన్, అశోక్, హరీష్, క్రాంతి తోపాటు అధిక సంఖ్యలో యుట్యూబ్ కళాకారులు ఉన్నారు.

## ఆంగ్లం స్టోరీ టెల్లింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి
# ఎంపికైన ఆదర్శ పాఠశాల, గొల్లపల్లి విద్యార్థిని వైశ్విక

**గొల్లపల్లి ఫిబ్రవరి 01 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ, ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల సంఘం(ఎల్టా), భర్తీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన కాస వైశ్విక జిల్లా స్థాయిలో జగిత్యాలలో జరిగిన స్టోరీ టెల్లింగ్ పోటిలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి చింతపండు వైష్ణవి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. వీరికి మార్గ దర్శకులుగా పాఠశాల ఆంగ్లోపాధ్యాయులు జి.వి. రమణ, రాకేష్, ప్రవీణ్ వ్యవహారించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల ఆనందంగా వుందని, విద్యార్థులు సరైన ప్రోత్సాహం అందిస్తున్నామని ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్





పోటీలకు ఎంపికైంది. ఈ నెల 13 న భారత కోకిల సరోజిని నాయుడు జయంతి రోజున హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటిలలో వైశ్విక పాల్గొననుంది. "డ్రీమ్ అచీవర్స్" అనే కథను ఆంగ్లంలో అసక్తికరంగా వినిపించినందుకు గాను బహుమతి అందించారు. స్పెల్ విజర్డ్ పోటీలో పాఠశాలకు చెందిన అన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కే. నగేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎల్టా జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజశేఖర్, కార్యదర్శి ధరందీప్ కార్యవర్గ సభ్యులు శరత్ బాబు, ప్రేమలత, బాసిత్, హరిక్రిష్ణ తదితరులు అభినందించారు.




# కెవి గుహన్‌తో శర్వానంద్ చిత్రం

శర్వానంద్ సినీ కెరీర్ ఒక అడుగు ముందుకు వేస్తుంటే, నాలుగు అడుగులు వెనక్కి పడుతుంది. ఒక హిట్టు పడిందని సంతోషించేలోపే నాలుగైదు ఫ్లాపులు వెనకాల వచ్చి చేరుతున్నాయి. కావాల్సినంత నటన, కష్టపడే తత్వం రెండూ ఉన్నా శర్వానంద్‌కు లక్ మాత్రం కలిసి రావట్లేదు. కొత్త కొత్త కథలు ట్రై చేస్తున్నా ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. ఇక చాలా కాలం తర్వాత 'ఒకే ఒక జీవితం'తో శర్వాకు కాస్త ఉపశమనం దొరికింది. కమర్షియల్‌గా పెద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించకపోయినా.. శర్వాకున్న బ్యాడ్‌లక్ మచ్చను తొలిగించింది. ఇక ఇటీవలే ఎంగేజ్‌మెంట్‌ను కూడా చేసుకుని కొత్త జీవితంలోకి అడుగుపెట్టడానికి ముస్తాబవుతున్నాడు. ఇక ఇదిలా ఉంటే శర్వా నెక్స్ట్ సినిమా ఎంటా? అనేది ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఒకే ఒక జీవితం తర్వాత 'భల్ మోహన్‌రంగా' ఫేమ్ కృష్ణ చైతన్యతో ఓ యాక్షన్ సినిమాకు సైన్ చేశాడు. కారణాలేంటో తెలియదు కానీ, ఈ ప్రాజెక్ట్ కాన్సిల్ అయినట్లు తెలుస్తుంది. ఇదే కథతో కృష్ణ చైతన్య, విశ్వక్ సేన్ దగ్గరికి వెళ్లాడని.. విశ్వక్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్ నుండి బయటకు వచ్చిన శర్వా మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కే.వి గుహన్ దర్శకత్వంలో శర్వా తన తదుపరి సినిమా చేయనున్నట్లు తెలుస్తుంది. 'హ్యాపిడేస్' తమిళ రీమేక్‌తో దర్శకుడిగా మారిన గుహన్.. తెలుగులో కళ్యాణ్ రామ్‌తో '118' తెరకెక్కించి సక్సెస్ సాధించాడు. ఆ తర్వాత డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు అనే సినిమాను యంగ్ టాలెంట్‌తో తెరకెక్కించి ఓటీటీలో రిలీజ్ చేశాడు. ఈ సినిమాకు ఓటీటీ ప్రియుల నుండి మంచి స్పందనే వచ్చింది. దీని తర్వాత ఆనంద్ దేవరకొండతో 'హైవే' తెరకెక్కించి మిశ్రమ ఫలితాన్ని అందుకున్నాడు. అసలు ఈ సినిమా వచ్చిందన్న విషయమే చాలా మందికి తెలియదు. కాగా కే.వి గుహన్ ఇటీవలే శర్వాకు ఓ థ్రిల్లర్ కథను నెరేట్ చేశాడట. కథ బాగా నచ్చడంతో శర్వా కూడా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని టాక్. ఈ సినిమాకు నిర్మాణ బాధ్యతలు దిల్‌రాజు తీసుకున్నాడట. ప్రస్తుతం చిత్రబృందం ప్రీ ప్రొడక్షన్ పనులలో నిమగ్నమైంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రటకన రానుంది. ఇక దీనితో పాటుగా శర్వా.. శ్రీరామ్ ఆదిత్యతో ఓ సినిమాకు కమిట్ అయినట్లు టాక్. అయితే కే.వి గుహన్‌తో సినిమా పూర్తయిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందట. ఇక ఒకే ఒక జీవితం ఇచ్చిన ఉత్సాహంతో శర్వా వరుసగా సినిమాలను సెట్స్ మీదకు తీసుకెళ్తున్నాడు.

# రెండు భాగాలుగా హరిహరవీరమల్లు

**ఫిలింనగర్‌లో టాక్ చక్కర్లు**

పవన్ కళ్యాణ్ కెరీర్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం హరిహర వీరమల్లు. క్రిష్- పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో వస్తున్న తొలి



చిత్రం ఇది. అలాగే పవన్ కళ్యాణ్ ని ఇప్పటి వరకు పీరియాడిక్ సినిమాల్లో చూసింది లేదు. హరిహర వీరమల్లుతో ఆ కోరిక తీరనుంది. హరిహర వీరమల్లు మూవీ మొగలాయిల కాలం నేపథ్యంలో తెరకెక్కుతోంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన పండుగలు సాయన్న అనే ఒక బందిపోటు జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. రెండు డిఫరెంట్ టైమ్ పీరియడ్స్ లో ఈ కథ సాగుతుందని టాక్. అయితే ఈ సినిమా అప్పట్లో ఎప్పుడో ప్రారంభమైనా ఇప్పటికీ నత్తనడకనే సాగుతోంది. టీజర్ వచ్చేస్తుందని సినిమా ఆల్ మోస్ట్ కంప్లీట్ అయిందన్న వార్తలు తప్ప మూవీ టీం నుండి ఎలాంటి అప్ డేట్లు రావడం లేదు. కరోనాతో షూటింగ్ ఆగిపోవడం పవన్ రాజకీయాల్లో బిజీ అయిపోవడం భారీ బడ్జెట్ సినిమా కావడంతో షూటింగ్ నిలిచిపోవడం ఇలా కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్లుగా ఏదో ఒక కారణంతో ఈ సినిమా వాయిదా పడుతూ వస్తోంది. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ అభిమానులను ఉర్రూతలూగించేలా హరిహర వీరమల్లు నుండి ఒక అప్ డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించనున్నారని ఫిల్మ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇదే కనుక జరిగితే పీకే ఫ్యాన్స్ కు అదిరిపోయే ఆఫర్ వచ్చేసినట్లే. ఈ వార్తలో ఎంత నిజముందో తెలియాలంటే మాత్రం చిత్ర బృందం నుండి అఫీషియల్ గా ప్రకటన రావాల్సి ఉంది. హరిహర వీరమల్లు నుండి ఇప్పటికే క్రిష్ టీం విడుదల చేసిన కొన్ని వీడియోల వల్ల సినిమా మీద ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు పెరిగాయి. ఎంఎం కీరవాణి ఇచ్చిన అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అంచనాలను పెంచింది. ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. పంచమి అనే పాత్రలో నిధి కనిపించబోతుంది. ఈ సినిమా కోసం పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు.

# నేను మనిషిగానే ఉంటా: మైఖేల్

సందీప్ కిషన్ హీరోగా రంజిత్ జయకోడి దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మైఖేల్'. ఈ చిత్రం ఫిబ్రవరి 3న సౌత్ ఇండియన్ లాంగ్వేజ్‌లతో పాటు హిందీలోనూ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ లో నిర్వహించారు. తాజాగా ఈ మూవీ మేకింగ్ వీడియోను మేకర్స్ వదిలారు. ఇందులో యాక్షన్ సీన్స్ ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి. సందీప్ కిషన్ పోరాట సన్నివేశాల్లో అదరగొట్టాడు. ఇక విజయ్ సేతుపతి, వరలక్ష్మి శరత్ కుమార్, గౌతమ్ మీనన్ ఆకట్టుకున్నారు. 'మన్నించేటప్పుడు దేవుడు అవుతాం మైఖేల్' అని అంటే 'నేను మనిషిగానే ఉంటాను మాస్టార్.. దేవుడవ్వాలనే ఆశ లేదు' అని సందీప్ చెప్పడం మూవీపై మరింత ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమాలో సందీప్ కిషన్ సిక్స్ ప్యాక్ బాడీ కోసం బాగా కష్టపడ్డాడని తెలుస్తోంది. దివ్యాంశ కౌశిక్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని నారాయణ్ దాస్ కె నారంగ్ సమర్పణలో భరత్ చౌదరి, పుస్కూర్ రామ్ మోహన్ రావు కలిసి నిర్మించారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి, వరలక్ష్మి శరత్ కుమార్, గౌతమ్ మీనన్ ముఖ్యమైన పాత్రలను పోషించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com